
# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 222, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 25 - అక్టోబర్ - 2024


## దూసుకు వస్తున్న 'దానా' తుపాను..
## ఏపీలో వర్షాలు పడే అవకాశం



తీవ్ర తుపాను దానా ముప్పు పొంచి ఉండటంతో ఏపీ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలను అప్రమత్తం చేసిన ఐఎండీ

తుపాను రేపు అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం లోపు తీరం దాటవచ్చని అంచనా

ఏపీ వ్యాప్తంగా రాబోయే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడి

## ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలదే..



తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం

న్యూఢిల్లీ : ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలకే ఉందంటూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలురించింది.

## భారత్‌లో వృద్ధుల జనాభా పెరుగుతుందా? యువ జనాభా ఎందుకు తగ్గుతోంది?



న్యూఢిల్లీ : తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వీలైనంత ఎక్కువ మంది పిల్లలను కనాలని రాష్ట్ర ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఇలాంటి ప్రకటనే ఇచ్చారు. జనాభా ప్రాతి ఓపదికన కేంద్ర ప్రభుత్వం నియోజ కవర్గాలను రీ డిజైనేట్ చేయ వచ్చని వార్తలు మిగతా..2లో

## మీ పార్టీ జీవన్ రెడ్డే ఫిరాయింపులు దుర్మార్గమన్నాడు... లెంపలు వేసుకుంటావా?



- జీవన్ రెడ్డి వంటి నేతనే ఫిరాయింపులు పార్టీ వ్యతిరేకమని చెప్తారన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే మోదీ ప్లస్ అదానీ అని ఎద్దేవా

## 2019 తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీ



- ఇరుదేశాధినేతల భేటీని నిర్ధారించిన విదేశాంగ శాఖ
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటన
- బ్రిక్స్ సదస్సు కోసం ఇప్పటికే రష్యాలోని కజాన్‌లో ఉన్న మోదీ, జిన్‌పింగ్

2లో

# ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద డ్రోన్ సమ్మిట్

మంగళగిరిలో అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024




అమరావతి : దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైంది. మంగళగిరిలో అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి మిగతా..2లో

ఇండియన్స్ అని బిల్ గేట్స్ కు చెప్పి ఒప్పించి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు తెచ్చాను

20వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యం

అమరావతిని దేశానికి డ్రోన్ నగరంగానూ, ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని స్పష్టం

వినూత్న ఆలోచనల దిశగా విద్యార్థులను మలచాలని విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి

# కేబినెట్ విస్తరణకు మళ్లీ బ్రేక్.. ఇక వారంతా మంత్రులయ్యేదెన్నడు..?

- కొత్త ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి మిగిలా మంత్రివర్గాన్ని కూడా త్వరలోనే భర్తీ చేస్తామంటూ ఎప్పటికప్పుడు లీకులు
- ప్రమాణస్వీకారం సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌తోపాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ కోసమే ఆయన ఢిల్లీకి వెళ్లినప్పటికీ వారి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాలేదు
- తాజాగా అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాలు విని అందరూ షాక్‌కు గురయ్యారు



హైదరాబాద్: కేబినెట్ విస్తరణ జరుగుతుంది.. ఇక తామంతా మంత్రులం అవుతున్నాం అని కలలు కంటున్న వారికి ఎప్పటికప్పుడు నిరాశలే ఎదురవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అవుతోంది. మిగతా..2లో

## లా ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్లు.. తల్లి, చెల్లితో ఆస్తుల వివాదమేనా?




- నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో ఐదు పిటిషన్లు దాఖలు చేసిన జగన్
- తల్లి, సోదరి సహా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తెలంగాణను ప్రతివాదులుగా చేర్చిన వైసీపీ అధినేత
- తల్లి, సోదరికి షేర్లు కేటాయించినా వివిధ కారణాలతో కేటాయింపులు జరపలేదని వివరణ
- వాటిని విత్ డ్రా చేసుకుంటున్నట్టు మరో పిటిషన్
- విచారణను నవంబర్ 8కి వాయిదా వేసిన ట్రైబ్యునల్

## రేవంత్ దృష్టిలో మోదీ, అదానీ అంటేనే డబుల్ ఇంజిన్: కేటీఆర్



- ప్రధాని ఆదేశానుసారమే రేవంత్ నడుచుకుంటున్నారని చెప్పారు.
- 2900 ఎకరాల అటవీ భూమిని మోదీ ఆదేశాలనుసారం ఆయనకు అప్పగించారు
- మూసీ పుట్టిన ప్రాంతం దామగుండం వద్ద 12 లక్షల చెట్లను నరికేందుకు చర్యలు తీసుకున్నారు

హైదరాబాద్: రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మిగతా..2లో

## ఒక్క ట్వీట్‌తో పొలిటికల్ సర్కిల్‌లో ఉక్కిరిబిక్కిరి.. ఇంతకీ ఏం జరగబోతోంది..!




- మరోవైపు టీడీపీలో సభ్యత్వ నమోదు అక్టోబర్ 26వ తేదీ నుంచి మొదలుకానుంది
- ఇక ఈ ఏడాది నుంచి టీడీపీ కొత్తగా జీవితకాల సభ్యత్వం ఇవ్వనుంది
- సభ్యత్వం నమోదులో అందరూ పాల్గొనాలని చంద్రబాబు పిలుపునిచ్చారు

2లో

# రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు.. రెడ్‌బుక్ పాలన సాగుతోంది: వైఎస్ జగన్



సహానా కుటుంబాన్ని పరామర్శించిన జగన్

పార్టీ తరఫున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామన్న మాజీ సీఎం

ఆమె మృతికి కారణమైన నవీన్ టీడీపీకి చెందిన వాడన్న వైసీపీ అధినేత

రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని వ్యాఖ్య

ఆడవాళ్లకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన

అమరావతి : గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి సహానా.. రౌడీషీటర్ నవీన్ దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే. గుంటూరు జీజీహెచ్‌లో ఉన్న మిగతా..2లో

## వయనాడ్‌లో ప్రియాంక గాంధీ నామినేషన్.. హాజరైన అగ్రనేతలు.. భారీ రోడ్ షో..



పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి గెలుపొందారు

తొలిసారిగా తన కోసం తాను ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిపారు

తనకు మద్దతు ఇచ్చినందుకు యూడీఎఫ్, కాంగ్రెస్ నేతలందరికీ కృతజ్ఞతలు

# తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పెద్ద దిక్కుగా చంద్రబాబు

## పార్టీ సభ్యత్వ శిక్షణా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి







కావలి,(శుభోదయం న్యూస్):కావలి నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో యాభై శాతం ఓటర్లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకోవడమే లక్ష్యంగా అందరం సమిష్టిగా కలసి పని చేద్దామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి - నారాయణ కల్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపును ఒక అదృష్టంగా భావించి ఆయన సంతృప్తి చెందేలా ప్రతి ఒక్కరం సభ్యత్వ నమోదును చేపడుదామని తెలిపారు. అనుకోని ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే సొంత వారే పట్టించుకోని ఈరోజుల్లో చంద్రబాబు ఇంటి పెద్ద దిక్కుగా తమ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటున్నారని తెలిపారు. చనిపోయిన వెంటనే మట్టి ఖర్చుల క్రింద రూ. 10 వేలు ఇవ్వడమే కాకుండా, 5 లక్షల ప్రమాద భీమా అందజేయనున్నారని తెలిపారు. కావలికి నేను ఒక సేవకుడిని మాత్రమే అని, ప్రతి కార్యకర్తకు ఏళ్ల వేళలా అండగా ఉంటానని అన్నారు. ప్రతి కార్యకర్త ఆర్ధికంగా ఎదగడానికి ప్రయత్నం చేస్తానని, త్వరలోనే కార్యరూపం దాల్చనున్నదని తెలిపారు. ప్రతి నిత్యం పార్టీ శ్రేణులకు ఉదయం 9 నుండి రాత్రి 11 వరకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నానని, ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించాలని తెలిపారు. ప్రతి ఒక్కరినీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్చుకోవడానికి కృషి చేయాలన్నారు. అధిక సభ్యత్వాలు చేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మరియు ఐటి మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహాయ సహకారాలతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని, రానున్న రోజుల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందాబోతున్నదని, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరగబోతున్నాయని తెలిపారు. సభ్యత్వ నమోదు పై ముందుగా తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, ఉపాధ్యక్షులు బీద గిరిధర్, మైనారిటీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ అప్కాఫ్ చైర్మన్ కొండూరు పాలి శెట్టి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నదాత మణి మాట్లాడారు. కావలి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించామని, అలాగే అత్యధిక సభ్యత్వాలు చేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో అగ్రగామి గా నిలిచేందుకు కృషి చేద్దామని అన్నారు. ట్రైనర్ చిట్టాబత్తిన కార్తీక్ సభ్యత్వ నమోదు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలునిర్వహించిన ఎస్సై సంపత్ కుమార్





పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్):పుల్లలచెరువు మండలం పోలీసులు విధులు నిర్వహిస్తూ సమాజం కోసం తన ప్రాణాలను వదిలిన పోలీసులను గుర్తు చేసుకుంటారని ఎస్సై ఎల్ సంపత్ కుమార్ విద్యార్థులకు తెలిపారు. పోలీసుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని కస్తూరిభా పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటిన్నారు.. ఈ కార్యక్రమం లో కస్తూరిబా ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి. ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాలుగోన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు





పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లల చెరువు మండల కేంద్రంలో రీ సర్వే చేసిన ఆరు రెవెన్యూ గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించుకునే మార్గముగా గ్రామ సభలో నిర్వహించామని తాసిల్దార్ తెలిపారు . పుల్లలచెరువు మండలం చౌటపల్లి రెవెన్యూ విలాకులో ఉన్న భూములను రీ సర్వే ద్వారా ఇబ్బంది పడుతున్న రైతులు అర్జీ రూపంలో వీఆర్వోలకి ఇవ్వాలని డి. టీ.కిరణ్.రైతులను కోరారు ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. ఎంపీటీసీ రాధాకృష్ణ.వీఆర్వో వసుంధర దేవి. భాష. కోటేశ్వరావు మండల సర్వే రాములు నాయక్. విలేజ్ సర్వే రాజశేఖర్. వెంకటేశ్వర్లు నాయక్ వైయస్సార్ పార్టీ నాయకులు జానకి రఘు.కె. కుమారు రైతులకు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణ కార్యక్రమం



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస) : టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం చిరుకూరపాడు గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పొగ నారుమడుల యాజమాన్యానికి అంతర సేద్యం సమగ్ర సస్యరక్షణ గురించి నీటి యాజమాన్యంపై రైతులకు మరియు క్షేత్ర సిబ్బందికి వివిధ రకాల సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర అధికారి జి ఉపేంద్ర ఐటీసీ జిపిఐ పిఎస్ఎస్ పొగాకు కంపెనీల ప్రతినిధులైన బి రాజశేఖర్ యు శ్రీనివాసరావు ఏ రామాంజనేయులు తదితరులు స్థానిక పొగనారుమడుల రైతులు పొగాకు బోర్డు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఏడాదికి కోటి పదిలక్షల పనిదినాల కల్పనే లక్ష్యం - పీడి డ్వామా



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఈఏడాది పూర్తయ్యేనాటికి కోటిపదిలక్షల పనిదినాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నామని, ఆదిశగాఅవసరమైన పనులనుగుర్తించి ప్రణాళికలు సిద్ధంచేసుకుంటున్నామని జిల్లానీటియాజమాన్యసంస్థ పథకసంచాలకులు గంగాభవాని గురువారం బోగోలులో అన్నారు. కావలి నియోజకవర్గంలోని అల్లూరు, బోగోలు, దగదర్తి, కావలిమండలాలకు చెందినఉపాధిహామీసిబ్బందికి బోగోలు మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమీక్షసమావేశంలో కోవూరుక్లస్టర్ అదనపు పథకసంచాలకులు మృధుల తోకలసి ఆమెపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఇప్పుడు శంకుస్థాపనలు జరుగుతున్న పల్లెపండుగపనులు డిసెంబర్ నాటికిపూర్తిచేసి సంక్రాంతినాటికి పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామన్నారు.



జిల్లాలో700 గ్రామ పంచాయతీలలో 2013 పనులను పల్లెపండుగలో ఎంపిక చేశారని, వాటినిపూర్తిచేసేందుకు ప్రభుత్వం 80 కోట్లరూపాయలు మంజూరుచేయడంజరిగిందన్నారు. ముఖ్యంగా1300 పశువుల షెడ్ల నిర్మాణాలను డిసెంబర్ నాటికిపూర్తిచేసి మార్చినెలలో రెండవవిడత పల్లెపండగ పనులకుశంఖుస్థాపనపనలుచేస్తామన్నారు. పైకార్యక్రమంలో అదనపుకార్యక్రమఅధికారులు శ్రీనివాసులు, పెంచలమ్మ , జ్ఞాన ప్రకాష్ ,చంద్రశేఖర్, నాలుగు మండలాలసాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, క్షేత్రసహాయకులు, కార్యాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టించుకోలేని ప్రభుత్వం
## అధికారులు మాకు సంబంధం లేనట్టు వ్యవహారం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): గాజువాక జూన్ అగనంపూడి ఫార్మాసిటీ కోలనీ లో 85వార్డ్ కొండపోరంబోకు ప్రభుత్వ స్థలం సర్వే నెంబరు 230/1 లో స్థానిక కార్పొరేటర్ ప్రోద్బలంతో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు పై తగిన చర్యలు తీసుకోలేని సచివాలయం సిబ్బంది అలాగే గాజువాక ఎమ్మార్వో మాకు సంబంధం అంటున్న ప్లానింగ్ సెక్రెటరీ ఇదంతా ఏపీ ఎల్ ఎల్ సి వారిదేనంటూ నిర్భయంగా చెప్తున్నా అధికారులు దీని వెనకాల గాజువాక ఎమ్మెల్యే అండ ఉండడంతో ఈ అక్రమ నిర్మాణాలు ఎక్కువ అవుతున్నాయి ఆయన ఎందుకు ఈ నిర్మాణాలన్నీ ప్రోత్సహిస్తున్నారు. ఈయనకు ఏమైన ముడుపులకు అంకిత ఉన్నారేమో అని ప్రజా సంఘాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే ప్రభుత్వ భూమిపై ఇంత లాగా దౌర్జన్యం చేస్తే మరి ఎందుకు కూటమి ప్రభుత్వాన్ని గగ్గోలు పెడుతూ స్థానికులు ఎమ్మెల్యే చెప్పిన మాట వినాలని ఎమ్మార్వో కనీసం కంప్లైంట్ ఇచ్చిన సరే పట్టించుకోలేదు సంబంధం లేనట్టు వ్యవహారం ఒక గవర్నమెంట్ అధికారి ఎమ్మెల్యే పక్షం ఎందుకు వహిస్తున్నారు. వీరిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అని ప్రజా సంఘ వ్యక్తులు నిలదీస్తున్నారు.

# ఎమ్మెల్యే, కార్పొరేటర్ అండతో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

అధికారులకు ముడుపులు అంకితం...





గుట్టుచప్పుడుగా వ్యవహారాలు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం 85వార్డ్ సర్వేనెంబర్ 230/1ఫార్మాసిటీ కాలనీ అగనంపూడి కొండ పోరంబోకు కబ్జా ఫార్మాసిటీ కాలనీ అగనంపూడి రెవిన్యూ పరిధిలో బి లేఔట్ సర్వే నెంబర్ 231లో ఫార్మసిటీ నిర్వాసితుల కొరకు బీలే ఓటు మొత్తం లేవట్టు పొందుపరచగా అందులో ఒకటి నుండి 45 వరకు ఉన్న ఇంటి స్థలాలు హై టెన్షన్ వైర్లు రావడం వలన వైర్లు కిందన లేఔట్ వేసిన పట్టాలు ఎవరికి మంజూరు చేసి ఉండలేదు. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గెలిసిన తర్వాత కొంతమంది గ్రామంలో ఒక్కొక్క సైటును అమ్ముకొని వారి చేత నిర్మాణ పనులు చేపడుతున్నారు. అందులో ఆ నిర్మాణ పనులు చేసేటప్పుడు టిడిపి సీనియర్ నాయకుడు అక్కడ ఉండి నిర్మాణం చేస్తున్నారు. ఈ గ్రామంలో ఇంటి స్థలాలు రానివారు చాలామంది ఉన్నారు. అలాంటి వారికి న్యాయం చేయకుండా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న లేమర్తి విలేజ్ లో సీనియర్ టిడిపి లీడర్ గాజువాక ఎమ్మెల్యే అండ దండలతో ప్రభుత్వ భూములన్ని కబ్జా చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ పేదవాళ్ల పేరు చెప్పి అన్యాయం అక్రమాలు చేస్తున్న కార్పొరేటర్.. కనీసం లేనివారు కట్టుకున్న పర్వాలేదు గాని ఉన్నవారు ఎక్కడినుండో వచ్చినవారు ఎలా కట్టుకుంటారు? అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు.?

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ



రెంటచింతల, మండల రిపోర్టర్- పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు కంప్యూటర్ విద్య కూడా నేర్చుకోవాలని ఎం ఎల్ ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ మేనేజర్ కళ్యాణ్ అన్నారు.మండలంలోని రెంటాల గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెంటచింతలకు చెందిన ఎంఎల్ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ వారు గురువారం కంప్యూటర్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజర్ కె కల్యాణ్ మాట్లాడుతూ నేటి సమాజంలో కంప్యూటర్ విద్య అందరికీ అవసరం అన్నారు.విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి కంప్యూటర్ విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకొని, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యతను పెంచుకొని చక్కని ప్రణాళికతో ముందుకు వెళితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విద్యను అందించేందుకు విద్యార్థుల ప్రయోజనం కోసం ఎం ఎల్ ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ కంప్యూటర్ ను అందజేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువరానిదన్నారు. కంప్యూటర్ ను వితరణ చేసిన ట్రస్ట్ కు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో లింగారెడ్డి పలువురు ఉపాధ్యాయులు, ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## టంగుటూరులో జరిగిన దివంగత పసుమర్తి జాకబ్ సంతాప సభ!





టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : టంగుటూరు అరుంధతినగర్ లోని యో రుషలేం క్రైస్తవ ప్రార్థనా మందిరంలో గురువారం దివంగత పసుమర్తి జాకబ్ (పోస్టల్ డిపార్ట్మెంట్) ఆదరణ కూడిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన పాస్టర్ ఎన్ ఆనందరావు (నార్త్ రాజుపాలెం - నెల్లూరు) మాట్లాడుతూ బాల్యం నుండి ఏసుక్రీస్తు వారిని సొంత రక్షకుడిగా అంగీకరించి జాకబ్ దేవుని సేవ పరిచర్యల్లో పాల్గొంటూ ఉండేవారన్నారు. అదేవిధంగా సంఘ పెద్దలతో సహోదరులతో ఎంతో అన్యోన్యంగా మెలుగుతుండేవారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సందేశాలు ప్రార్థన గీతాలు ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివంగత జాకబ్ సతీమణి శ్రీమతి పసుమర్తి నాగలక్ష్మి వారి కుటుంబ సభ్యులు పసుమర్తి దాసు తదితరులు మరియు స్థానిక సంఘ పెద్దలు పాస్టర్ గర్నిపూడి సాంబయ్య రేనుమాల బాలయ్య కొమ్ము బాలకోటయ్య తలారి విక్టర్ తదితరులు ఈ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## భైరవేశ్వరుని సన్నిధిలో ఆకుపాటి దంపతులు ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాటకేంద్రం భైరవ కోన లోని త్రిముఖ దుర్గాంబ దేవి, భైరవేశ్వరుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సోయగాలతో కనువిందు




చేసే జలపాతంతో భైరవకోన పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. ఈ క్షేత్రంలో కోటి శివలింగాలు ఉన్నట్లు, ఎంతోమంది ఋషులు ,మునులు ఇక్కడ పరమేశ్వరుని కటాక్షం కొరకు తపస్సు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## హత్యలు... అత్యాచారాలు చేసిన వారికి ప్రమోషన్లు ఇచ్చిన చరిత్ర జగన్ ది

### గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో– కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్)తెనాలి ఘటనలో బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందిన సహానా విషయంలో మాజీ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలతో ఆమె ఆత్మ క్షోభిస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు.రౌడీ షీటర్ నవీన్ చేతిలో గాయపడిన సహానాపై అత్యాచారం జరిగిందంటూ మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలు వల్లెవేయటం సిగ్గుచేటన్నారు. జగన్ నియంతృత్వంతో త్వరలోనే వైసీపీ కాలగర్భంలో కలిసిపోతుందని అయన జోస్యం చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై గురువారం అయన మీడియాతో మాట్లాడారు. సహానా ఘటనలో జగన్ వన్ని విషపూరిత విమర్శలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సుఖ శాంతులతో ఉంటే వైసీపీ నేతలకు నిద్రపట్టదన్నారు. శవాలని పీక్కుతినే రాబందులకి మానవ రూపాలే వైసీపీ నేతలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శవాల కోసం రాబందులు ఆకాశంలో చక్కర్లు కొట్టినట్లు రాష్ట్రంలో ఎక్కడ శవం దొరుకుతుందా అని వైసీపీ నేతలు ఎదురుచూస్తుంటారని దుయ్యబట్టారు. దేశ రాజకీయ చరిత్రలోనే శవ రాజకీయాలకు పేటెంట్ హక్కు పొందిన పార్టీగా చరిత్రలో వైసీపీ నిలిచిపోతుందంటూ ఏద్దేవ చేశారు వైసీపీ ప్రభుత్వానికి 11సీట్లు కూడా ఎందుకొచ్చాయా అని ప్రజలు బాధపడని క్షణం లేదన్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఎలా బిక్కుబిక్కుమంటూ రోజులు గడిపారో ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. జగన్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తాడేపల్లిలోని సీఎం ఆఫీసు పక్కనే మహిళను అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని పట్టుకోలేని అసమర్ధ ముఖ్యమంత్రికి మహిళల భద్రత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ హయాంలో జరిగిన ఎన్నో అమానవీయ ఘటనల్లో బాధితులను అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరిని కూడా జగన్ ఎందుకు పరామర్శించలేదో చెప్పే దమ్ము ధైర్యం వైసీపీ నేతలకుందా అని ప్రశ్నించారు. హత్యలు అత్యాచారాలు చేసిన వారికి ప్రమోషన్లు ఇచ్చిన దుష్ట చరిత్ర జగన్ దంటూ విరుచుకుపడ్డారు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆళ్ళ హరి అన్నారు.

## చిన్నారుల అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం

### - క్రెడిట్ అక్స్ గ్రామీణ లిమిటెడ్ డివిజన్ మేనేజర్ జగదీష్



తనకల్లు, (శుభోదయం న్యూస్): చిన్నారుల అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని క్రెడిట్ ఆక్స్ గ్రామీణ లిమిటెడ్ డివిజన్ మేనేజర్ జగదీష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చీకటిమాని పల్లిలో గురువారం సోషల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు ఆర్థిక లావాదేవాయువుల గురించి వివరించారు అనంతరం అంగనవాడి కేంద్రంలో 30 మంది చిన్నారుల కోసం బేబీ చైర్స్ తోపాటు,





నాలుగు కుర్చీలు, రెండు మ్యాట్లు అందించారు. అంగనవాడి కేంద్రమునకు అవసరమగు వస్తువులు అందించిన క్రెడిట్ ఆక్స్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ కు నల్లచెరువు సిడిపిఓ గంగ రత్నమ్మ, సూపర్వైజర్ లక్ష్మీదేవి వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఉన్నటువంటి పేద ప్రజల ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకుని అంగన్వాడి కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నల్లచెరువు ప్రాజెక్టు పరిధిలోని మరికొన్ని అంగన్వాడి కేంద్రాలకు మీ సహాయ సహకారాలు అందించాలని సంస్థ డివిజన్ మేనేజర్ ని సూపర్వైజర్ లక్ష్మీదేవి కోరగా అందులో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఆదినారాయణ, బ్రాంచ్ మేనేజర్ పవన్ కళ్యాణ్, బ్రాంచ్ సిబ్బంది భరత్ కుమార్ నవీన్, అంగన్వాడి కార్యకర్తలు రెడ్డమ్మ దిల్షాద్ అలివేలు కవిత నాగవేణి గర్భవతులు బాలింతలు చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబ్బడి పోటీలకు ఎంపికైన శ్రీ శారదా హైస్కూల్ విద్యార్థి బృందారెడ్డి



తనకల్లు (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మొలకలచెరువులోని శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి వైయస్ బృందారెడ్డి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్ తెలిపారు. తిరుపతి జిల్లా పుత్తూరులో గురువారం జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో బృందారెడ్డి మంచి ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు ఆయన అన్నారు. మా స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం తమకెంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని బృందారెడ్డినీ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మురళి, నజీర్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు.

## చిన్నారులకు అండగా నిలుస్తున్న మానవత్వం వాదులు



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): కర్నూలు జిల్లా తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామంలో బోయ ఆంజనేయులు 21/2/ 2021 తేదీన మృతి చెందడం జరిగింది. బోయలక్ష్మి 20 /10/ 2024 తేదీన మరణించడం జరిగింది. వీరిద్దరు కు సంతానం ముగ్గురు ఆడపిల్లలు పెద్ద కుమార్తె బోయ జయ శ్రీ కు 12 సంవత్సరములు, రెండవ కుమార్తె అంకిత కు 8 సంవత్సరములు, మూడవ కుమార్తె బోయ ఉషా శ్రీ కు 4 సంవత్సరాలు గలరు. ఈ ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రులు లేక అనాధలు అయినటువంటి పిల్లలకు అండగా నిలుస్తున్న దాతలు ఏంవిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులికొండ, బాలరంగ్య, గుత్తి శ్రీధర్ , ప్యాపిలి బంగి నాగరాజు, ప్రతాప్ ఆధ్వర్యంలో రు.21,000 , ప్యాపిలి వెంకటరమణ ఆచారి రు.10,000 , దేవనకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏ ఉచ్చురప్ప , కే విజయరాజు రు ,20,000/–ఆర్థిక సహాయం చేయడం జరిగింది,మారేళ్ల రైతు కురవ గడ్డం లాలప్ప రు.10,000 రూపాయలు,పి కోటకొండా శ్రీ జ్యోతి స్కూల్ రు.1000 , రాతన రాజు తుగ్గలి కరెంట్ ఆపరేటర్ రు.500, ప్రకాశం జిల్లా పెద్ద దోర్నల బోగ్యం పుల్లయ్య రరు.2000 అనాధ అయినటువంటి పిల్లలకు అండగా నిలిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వాల్మీకి అంజి, తలారి రామచంద్రుడు, హెూసూర్ రామచంద్ర , మీసేవ రాముడు, దేవర ఇంటి వెంకటరాముడు,గొల్ల రామయ్య, నక్క చెన్నకేశవులు, డాక్టర్ మద్దయ్య, నల్లన్న, ముట్టి రవి తదితరులు న్నారు.ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయం చేస్తారని వారు కోరారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): భారీ వర్షాల వల్ల రబీ సీజన్ లో నష్టపోయిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద నామమాత్రపు ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు..గురువారం అమరావతి వ్యవసాయ శాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ పంటల బీమా పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, వ్యవసాయ శాఖ అధికారి వైవి మురళీకృష్ణ, అన్ని క్లస్టర్ల ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్ లో నష్టపోయిన పంటలకు బీమా పథకానికి అర్హత కలిగిన రైతుల నుండి నామమాత్రపు ప్రీమియం చెల్లించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను





ఆదేశించారు. డిసెంబర్ 15 నాటికి పంటల భీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పంటల బీమా పథకానికి రైతులే స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీమియంపై రైతులకు అవగాహన కల్పించడంలో అశ్రద్ధ చేయరాదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో శనగ, వరి, జొన్న, మినుము, వేరుశనగ, ఉల్లి పంటలను గ్రామ, మండల యూనిట్లుగా తీసుకొని డిసెంబర్ 15 లోపు నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే ఏఐసి, ఫ్యూచర్ జనరలి బీమా కంపెనీల నుండి పంట నష్ట పరిహారం అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన సెనగ పంటను గ్రామ యూనిట్ గా తీసుకొని ఎకరాకు 84 రూపాయలు నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 28వేల రూపాయలు బీమా వర్తిస్తుందన్నారు. వరి పంటను మండల యూనిట్ గా తీసుకొని ఎకరాకు 126 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 42 వేల రూపాయలు, జొన్న పంటకు మండల యూనిట్ గా తీసుకొని ఎకరాకు 60 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 19,800 రూపాయలు, మినుము పంటకు ఎకరాకు 48 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు19 వేల రూపాయలు వర్తిస్తుందన్నారు. అలాగే వేరుశనగ పంటను జిల్లా యూనిట్ గా తీసుకొని ఎకరాకు 64 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 32 వేల రూపాయలు, ఉల్లి పంటను జిల్లా యూనిట్ గా తీసుకొని ఎకరాకు 90 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 45 వేల రూపాయలు బీమా వస్తుందని ఆమె వివరించారు. అంతకుముందు జిల్లాలో మూడు నెలల్లో చేతికి వచ్చే శనగ పంటను 70 వేల హెక్టార్లలో వేసి మిగిలిన 9 నెలల కాలం వృధాగా ఉంచుతున్నారని అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల సహకారంతో ప్రత్యామ్నాయ పంటల దిగుబడిని ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించాలని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ కు కలెక్టర్ నివేదించారు. అలాగే జిల్లాలో మహానంది, ప్యాపిలి, డోన్ పరిధిలోని మండలాల్లో అధిక దిగుబడినిచ్చే అరటిపంటను సంవత్సరం పాటు కొనసాగింపుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు..అనంతరం ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కరదీపికలను కలెక్టర్ వ్యవసాయ అధికారులు ఆవిష్కరించారు.

## ఇసుక వాహనాల రద్దీతో దెబ్బతిన్న ఆర్, అండ్, బి,రహ దారి

### రహదారి పనులు చేపట్టాలని గ్రామస్తులు వినతి



సిద్దవటం, (శుభోదయం న్యూస్): మండలంలోని జంగాలపల్లె,వెలుగు పల్లి, గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గత వైసిపి ప్రభుత్వంలో జంగాలపల్లె పెన్నానది నుండి ఇసుక ట్రాక్టర్లు,టిప్పర్లతో మితి మీరిన రవాణా జరగడంతో పూర్తిగా కల్వర్టు రహదారి దెబ్బ తినింది అటు వాహనదారులకు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న కల్వర్టు,రహదారి పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఆర్ అండ్ బి డి.ఈ షేక్ షావలి రహదారి మరమత్తులపై వివరణ కోరగా ఇసుక వాహనాలు అధిక రద్దీగా వాహనాలు వెళ్లడం వల్ల జంగాలపల్లె వద్ద రహదారి దెబ్బతినిందని ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు.



## పి.డి.ఎస్.యు 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ





నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి.డి.ఎస్.యు.) 50 వసంతాల పోస్టర్ లను నంద్యాల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు రఫీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు .రఫీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియాలో పురుడు పోసుకున్న పిడిఎస్ యు(1974 అక్టోబర్ 12 నాటికి) 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపు నిచ్చారు. 60 దశకంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, శ్రీకాకుళ, నక్సల్ బరి పోరాటాల ప్రేరణతో ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు అనేకమంది విద్యార్థి రత్నాలు తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం అర్పించారు. వారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమసమాజ స్థాపన కోసం కృషి సాగిస్తున్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానాన్ని పెంపొందించ వలసిన విశ్వవిద్యాలయాలు చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలు సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పూర్వవిద్యార్థులు, ప్రజలు అందరూ విజయవంతం చెయ్యాలని కోరుతున్నాం . అక్టోబర్ 28వ తేదీన రాజమండ్రి నగరంలో జాతీయ సభ మరియు నవంబర్ 5వ తేదీన నేషనల్ పీజీ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్ర సభను జయప్రదం చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు రాష్ట్రనాయకుడు షైక్. షాహీద్, నంద్యాల పట్టణ నాయకులు ధను,సుధీర్ ,చందు,విజయ్,కిరణ్,హరి,వంశీ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఏపీ రాష్ట్ర మంత్రులను కలిసిన కుప్పాల వెంకట సుబ్బయ్య





సిద్ధవటం, మండల రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): ఏపీ సచివాలయంలో శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ,బీసీ వెల్ఫేర్ మంత్రి . సవిత , పౌర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కలిసిన ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య సిద్ధవటం మండలం లోని పలు ప్రజా సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది.ముఖ్యంగా మండలంలో చాలా గ్రామాలలో సిసి రోడ్లు , మంచినీటి సమస్యలను ,పేదలకు సంబంధించిన ఇళ్ల స్థలాలు, భూ అక్రమాల గురించి వివరించి వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. సిద్ధవటం మండలంలో ని టూరిజం ను , ముఖ్యంగా సిద్ధవటం కోటను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని మరియు ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మించటం వలన ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు తో చెప్పటం జరిగింది. మంత్రులందరూ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా నందిగామలో రక్త దాన శిభిరం ఏర్పాటు





ఏపీ స్టేట్ బ్యూరో– కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన “పోలీసు అమర వీరుల సంస్మరణ దినం” జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌఎం





డి.జి.పి. శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ది. 21.10.2024వ తేదీ నుండి ది.31.10.2024వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల సంస్కరణ



వారోత్సవాల్లో భాగంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్, ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నందిగామ సబ్ డివిజన్, నందిగామ రూరల్ కంచిక చెర్ల గ్రామంలోని ఓ.సి.క్లబ్ ఫంక్షన్ హాల్ నందు ది.24.10.2024వ తేదీన కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వారి ద్వారా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు మరియు ఇతరులు మొత్తం సుమారు 500 మంది రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్, మాట్లాడుతూ..... ది.21.10.2024వ తేదీ నుండి ది.31.10.2024వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఈ రోజు నందిగామ రూరల్ కంచిక చెర్ల గ్రామంలోని ఓ.సి.క్లబ్ ఫంక్షన్ హాల్ నందు రక్త దాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరానికి తరలి వచ్చి రక్తదానం చేసిన పోలీసు అధికారులను మరియు సిబ్బందిని ప్రతేకంగా అభినందించడం జరిగింది. అనంతరం మహిళా పోలీసులతో నగర పోలీస్ కమీషనర్ మాట్లాడి ప్రజలందరికీ సైబర్ సిటీజన్ యాప్ పై, సైబర్ నేరాలు ఎ విధంగా జరుగుతాయి అనే విషయాలపై, మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కల్పించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ డి. సి. పి. శ్రీ ఉమా మహేశ్వర రాజు ఐ. పి. ఎస్. , నందిగామా ఎం ఎల్ ఏ శ్రీమతి టి సౌమ్య , నందిగామ ఏ సి పి డా. బి రవికిరణ్ , ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, సిబ్బంది మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

### ప్రధాన జంక్షన్ లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ట్రాఫిక్ సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన జంక్షన్ల వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు మరియు ఇతర ట్రాఫిక్ సమస్యలను పోలీస్ అధికారులు కమిషనర్ కి వివరించగా, విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజల శ్రేయస్సు కొరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎటువంటి అంశాలు ఉన్న దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ట్రాఫిక్ పోలీస్ వారు వివరించిన సమస్యను విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు పరిశీలించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్, పోలీసు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, బాల మురళీకృష్ణ, రమేష్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## భుజంగేశ్వర స్వామి ఆలయ షాపుల ఆక్రమణలపై కొరడా జులిపించిన దేవాదాయశాఖ అధికారులు

### షాపులకు తాళాలు వేసి సీజ్ చేసిన దేవాదాయ శాఖ అధికారులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లీ సమేత భుజంగేశ్వర స్వామి ఆలయం ల భూములను ఆక్రమించుకొని శాశ్వత కట్టడాలను నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమణల దారులపై దేవాదాయ శాఖ కొరడా



జులిపించి షాపులకు తాళాలు వేసి సీజ్ చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు. ఈ నేపథ్యంలో



పట్టణంలో ఉద్రిక్తతలు నెలకొనే అవకాశం ఉన్నందున ముందుగానే దేవాదాయశాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. షాపులకు తాళాలు వేసే క్రమంలో ఒకింత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల రంగ ప్రవేశంతో సమస్య సద్దుమణిగింది. ఈ సందర్భంగా షాపుల యజమానులు మాట్లాడుతూ గడచిన 50 సంవత్సరాలుగా అదే స్థలంలో వ్యాపారాలు చేసుకుని తమ కుటుంబాలు జీవనం సాగించాయని,నేడు దేవాదాయశాఖ అధికారులు షాపులను సీజ్ చేసి తమ కుటుంబాలను బజారు పాలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా షాపుల నివాహకులకు నోటీసులు జారీ చేశామని వారి నుంచి కనీస స్పందన కూడా లేదని అన్నారు. ఆలయానికి రావలసిన బాడుగలు కూడా సరిగా చెల్లించనందున దేవాదాయ శాఖ చర్యలు చేపట్టినట్లు వారన్నారు. 12 షాపులు ఉండగా 11 షాపులను సీజ్ వేసినట్లు వారు తెలిపారు. ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎం పానకాలరావు, సూపర్ండెంట్ శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో గిరిరాజు నరసింహబాబు, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ లు టి కిషోర్ బాబు, మధుసూదన్, ఏఎస్ఐ ముల్లా స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి





పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ లక్ష్మణ్ (శుభోదయం న్యూస్ ): పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామానికి చెందిన చిలుకబత్తిని పోచాలు వయస్సు (19 ) సంవత్సరాలు అనే యువకుడు ఉరివేసుకొని చనిపోయాడు తండ్రి పెద్దకోటయ్య. చిలకబత్తిని లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంపత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు పూర్వపరాలు విచారిస్తున్నారు. సందర్భంగా సంఘటన గురించి ఎస్ఐ మాట్లాడుతూ చిలక బత్తిని పోచాలు అనే యువకుడు గురువారం ఉదయం వ్యక్తిగత సమస్యల వల్ల మనస్థాపంచెంది తన ఇంటిలోనే ఉరివేసుకొని చనిపోయాడని తెలియజేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### యోగా దుస్తులను బహూకరించిన గణితోపాధ్యాయిని




సింగరాయకొండ, రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):సింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాల గణితోపాధ్యాయిని శ్రీమతి టి. అంజమ్మ పాఠశాల విద్యార్థులలో యోగా పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికై పోటీ లో పాల్గొనబోతున్న విద్యార్థినులకు యోగా దుస్తులను బహూకరించారు.గురువారం నాడు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే.మహాలక్ష్మి చేతుల మీదుగా ఈ దుస్తులను విద్యార్థినులకు అందజేశారు.తమకు అందించిన యోగ దుస్తులు తో విద్యార్థినులు యోగ పోటీలలో రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థినులకు యోగా దుస్తులు అందజేసిన అంజమ్మ గారికి విద్యార్థినులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నేరాలకు పాల్పడినా, నేరాలను ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని కౌన్సిలింగ్ చేశారు. మారండి.. కుటుంబంతో కలిసి సమాజంలో మంచిగా బ్రతకండని సూచించారు. దందాలు, పంచాయతీలు మానుకోవాలన్నారు. తమకు రాజకీయ నేతల అండ ఉందని తామేమి చేసినా ఎవరూ ఏమీ చేయలేదని విర్రవీగితే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇకపై ఏదైనా నేరం చేసినా చేయించినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మోటార్ సైకిళ్ల మరియు గంజాయి దొంగలుని అరెస్ట్ చేసిన పోలీసులు!




సింగరాయకొండ, మండలం రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్న పలువురిని సింగరాయకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 2 కేజీల గంజాయి, 13 మోటార్ సైకిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ కు తరలించిన వారిలో..చిలకలూరిపేటకు చెందిన కుంభ గోపి తండ్రి సుందర్ రావు, చిలకలూరిపేటకు చెందిన ఉయ్యాల రవి తండ్రి యోగయ్య, తెనాలి టౌన్ గుంటూరు జిల్లాకు చెందిన చుక్క నాగ గోపీచంద్ తండ్రి శ్రీనివాసరావు, మోటుమాల గ్రామానికి చెందిన కోడూరి సుబ్బారెడ్డి తండ్రి వీర రాఘవులు, జె.పంగులూరు గ్రామానికి చెందిన రాగిబోయిన వాసు బాబు తండ్రి రాఘవయ్య అను ముద్దాయిలు.. పలుమార్లు మోటార్ సైకిళ్ళు దొంగిలించి జైలుకి వెళ్ళినట్లు సీఐ తెలిపారు. కుంభ గోపి, ఉయ్యాల రవి దాదాపు 12 మోటర్ సైకిళ్లు దొంగతనం చేసి.. వాటిల్లో మోటుమల గ్రామానికి చెందిన కోడూరి సుబ్బారెడ్డికి 5 మోటర్ సైకిళ్లను విక్రయించాగా, జే.పంగులూరు గ్రామానికి చెందిన రాగినబోయిన వాసుబాబుకి 3 మోటార్ సైకిళ్లను అమ్మినట్లు చెప్పారు. ఒక్కొక్క మోటార్ సైకిల్ ను 5 వేల నుండి 10 వేల వరకు అమ్మి వచ్చిన నగదును జల్సాలకు వినియోగించినట్లు చెప్పారు. ఈ విధంగా మోటార్ సైకిళ్ల దొంగతనం చేస్తు వచ్చిన డబ్బులతో ఖర్చులకు, లాయర్ ఫీజులకు సరిపోవట్లేదని గంజాయి అమ్మలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో వారికి చుక్క నాగ గోపీచంద్ పరిచయమై అతను కూడా గంజాయి వ్యాపారంలో కలుస్తానని చెప్పగా, సుమారు 4 రోజుల క్రితం కుంభ గోపి, ఉయ్యాల రవి ఇద్దరు ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ కి వెళ్లి.. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద 2 కేజీల గంజాయిని, ఒక్కొక్క కేజీ 2 వేల రూపాయల చొప్పున కొనుగోలు చేశారు. గురువారం నాడు ఎన్ హెచ్ 16 ఎమర్జెన్సీ లాండింగ్ ఒంగోలు నుండి నెల్లూరు వైపు పోలేరమ్మ గుడి వద్ద కొనుగోలు చేసిన కేజీల గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రెండు వందల రూపాయల చొప్పున అమ్ముకుంటే పెద్ద మొత్తంలో లాభం వస్తుందని చుక్క నాగ గోపిచంద్ (గోపి) ప్లాన్ చేసినట్లుగా గుర్తించిన పోలీసులు... జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.. సింగరాయకొండ సి.ఐ సిహెచ్ హజరత్తయ్య, సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర చాకి చక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద 2 కేజీల గంజాయి, 4 మోటర్ సైకిల్ ను స్వాధీన పరుచుకున్నారు. ముద్దాయిలు తెలిపిన వివరాల మేరకు 8 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. చోరీలకు పాల్పడిన వ్యక్తులను డిమాండ్ కి పంపారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్రా ను జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో ఏఎస్ఐ మహబూబ్బాషా, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సుమన్, శ్రీను లను సిఐ అభినందించారు.

## రేష్మన్ శ్రీకర్ పుట్టినరోజు పలు సేవా కార్యక్రమాలు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): అడపా రేష్మన్ శ్రీకర్ పుట్టినరోజు సందర్భంగా తాతయ్య న్యాయవాది పోకల వెంకట రామారావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు అనాథ పిల్లల ఆశ్రమంలో భోజనం వసతి ఏర్పాటు తో పాటు పిల్లలకు నోట్ బుక్స్ పండ్లు కాయలు పంపిణీ చేశారు. రేష్మన్ శ్రీకర్



పుట్టినరోజు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు పేద విద్యార్థులకు స్వీట్లు పండ్లు కాయలు తోపాటు పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అసిస్ట్ ఆఫీసర్ వడ్డేంపూడి సుజాత మాట్లాడుతూ పోకల వెంకట రామారావు గారు వారి కుటుంబంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు ముఖ్యమైన రోజుల్లో అర్భాటాలకు పోకుండా పేదలకు ఆర్థికంగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేయడం పదిమందికి ఆదర్శనీయమని కొనియాడారు ఈ సందర్భంగా ఒంగోలు నారాయణ స్కూల్ నందు చదువుతున్న పేద విద్యార్థి సంపత్ కు ఫీజు నిమిత్తం 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సేవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ .సేవ్ యాని మల్ ఫౌండేషన్ చైర్మన్ దివ్య. మల్లవరపు శ్రీనివాసరావు బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసీం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో కృషి చేసినవారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరు

### మార్కాపురం రాంభూపాల్ రెడ్డి, కటకం సజన



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్ కు పునాది వేసుకోగలరు అని అటువంటి పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలు అని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మార్కాపురం రాంభూపాల్ రెడ్డి, పామూరు కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపల్ కటకం సజన లు అన్నారు .గత సంవత్సరం మార్చినెలలో



నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి మరియు రెండో సంవత్సరాలలోమొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈరోజు పామూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కారణాలతో విద్యార్థులు మధ్యలో చదువు మానుకోకూడదనే సంకల్పంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి ఎంతో అభినందనీయులని కార్యక్రమము లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ సజన రాంభూపాల్ రెడ్డి ని కొనియాడారు. మరియుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ సజన మాట్లాడుతూ విద్యారంగంలో పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రధానమంత్రి గుర్తించిన రాంభూపాల్ రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనకెంతో గర్వకారణం. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు, ప్రశంసా పత్రాలు రాంభూపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సజన మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమానంతరం కెజిబివి సిబ్బంది మార్కాపురం రాంభూపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

### భూసమస్యలపై తహశీల్దార్ హసీనసుల్తాన తో చర్చించిన బిసివి అధ్యక్షులు శివరామక్రిష్ణ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): పరిగి మండలపరిదిలోని పరిగి, ఊటుకూరు, గ్రామాలలోని పేద రైతుల భూసమస్యపై బహుజన చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామక్రిష్ణ బిసివి బృందం తో కల్సి పరిగి మండల తహశీల్దార్ హసీనసుల్తానాతో చర్చించారు.ఈసందర్భంగా హైకోర్టున్యాయవాది శివరామక్రిష్ణ మాట్లాడుతు ఊటుకూరు మరియు పరిగి గ్రామ పరిధిలోని పేదరైతులకు సంబంధించిన భూ సమస్యల వీలైనంత తొందరగా పరిష్కరించాలని డిమాండ్ చేసారు.అందుకు తహశీల్దార్ హాశీనాసుల్తాన స్పందించి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీచిగానిపల్లి రామాంజినప్ప, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్ ,ఉపాధ్యక్షుడు చల్లాపల్లి ఈశ్వర్,కోఆర్డినేటర్ శెట్టిపల్లి నరసింహులు, పైడిటి రాందాస్ ,పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కోనాపురం కొల్లప్ప,రిటైర్డ్ విఆర్ ఓ గోవిందప్ప ,సుధీర్, ఇట్టా పల్లి, ఊటుకూరు సంబంధించిన బహుజన చైతన్య వేదిక సభ్యులు పాల్గొనడం జరిగింది.


## కార్పొరేట్ కంపెనీల ఇంటర్వ్యూలలో ప్రకాశం విద్యార్థుల విజయ దుందుభి





కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనలియర్ విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగాల ఎంపికలో విజయ దుందుభి మోగిస్తున్నారు. బుధవారం క్యూ -స్పైడర్స్ కాలేజీ నిర్వహించిన ఇంటర్వ్యూలో 31 మంది ఎంపికైనట్లు టెక్నికల్ డైరెక్టర్ కే.డాక్టర్ కే విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ ప్రతినిధులు ప్రతిభా ఉజ్వల్,పి. ఐశ్వరరాయ్ లు ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తర్వాత కరెస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాబిన్ లో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో 100 మంది పైగా ప్రకాశ విద్యార్థులు వివిధ కార్పొరేట్ కంపెనీలలో క్యూ -స్పైడర్స్ రోల్స్ లో పనిచేస్తున్నారని, వారి ప్రతిభ తమను ఈ ఏడాది ఇక్కడ ఎంపికలకు వచ్చే పరిస్థితులు కల్పించామన్నారు. అలాగే ఈ బ్యాచ్ విద్యార్థులు కూడా మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు.%×దీవీ-=.జీ% టెక్నాలజీస్ సాఫ్ట్వేర్ కంపెనీ మూడు లక్షల వార్షిక వేతనంతో గతవారం ఐదుగురిని ఎంపిక చేసుకున్నట్లు డాక్టర్ విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ తమ కాలేజీలో ప్రాంగణ ఎంపికలకు రావడం కాలేజీ విద్యార్థుల నైపుణ్య సమర్థతకు తార్కాణమని కరస్పాండెంట్ రామయ్య సగర్వంగా చెప్పారు. అలాగే హెచ్.సి.ఎల్,విప్రో తదితర కంపెనీలకు సుమారు 100 మంది ఉద్యోగాలకు ఎంపికై ఉన్నారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావులు అభినందించారు. ప్లేస్మెంట్ ఇన్ చార్జ్ యన్.మాధవరావు, కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావాలి పాల్గొన్నారు.

# మేడాలమ్మ తల్లిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద




గుమ్మడిదల (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండలం నల్లవల్లి అటవీ ప్రాంతంలోని మేడాలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కోరిన కోరికలు తీర్చే తల్లి నల్లవల్లి మేడాలమ్మ దేవాలయం ఎంతో మహిమగల క్షేత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర



నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, రాంబాబు, నల్తూరు యాదగిరి, భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులే వెన్నెముక..... కల్లు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిపి




దోమ, (శుభోదయం న్యూస్): పరిగి పరిసర ప్రాంతంలో గల ఓ జి ఏ అండ్ ఎగ్జిబిషన్ సొసైటీ కళాశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం మరియు పర్యావరణ మార్పు అనే అంశం పైన విద్యార్థులచే పలు దేశాల యొక్క పర్యావరణం గురించి నాటక రూపంలో ప్రదర్శించడం జరిగింది. ప్రతి ఒక విద్యార్థి ఒక మొక్కను నాటి పర్యావరణానికి వెన్నెముకగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరిగి మాజీ ఎంపీపీ కల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పర్యావరణానికి వెన్నెముక వంటి వాడని కొనియాడారు.వన సంరక్షణ మన సంరక్షణ, పర్యావరణాన్ని పరిరక్షించినపుడే మనము సుఖంగా ఉండగలం.పర్యావరణ పరిరక్షణకై ముందుగా విద్యార్థులు మార్పు తీసుకురావాలని అపుడే మన పరిసరాలు సుసంపన్నంగా సురక్షితంగా ఉంటాయని తెలియజేశారు. మనిషి సుఖ జీవితాలకు పోయి కనీసం పర్యావరణంపై దృష్టి సారించడం లేదని కొనియాడారు. ఎపుడు మానవుడు రూపాయి కోసం మాత్రమే దిగులు పడుతున్నారు కానీ పర్యావరణంపై ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. విచ్చలవిడిగా వ్యవసాయ పంటలపై రసాయన పదార్థాలు ఉపయోగించడం వలన జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని సూచించారు. పర్యావరణంలో భాగంగా మొక్కలు నాటడం సంతోషకరం అని సూచించారు. పర్యావరణ నాశనానికి సెల్ ఫోన్లు కూడా ఒక కారణం అని తెలియజేశారు. ఇంగ్లీష్ భాషపై మోసు తో తెలుగు భాష ప్రాముఖ్యతను మరిచిపోయి శతకాలను మరిచిపోయారని శతకాలలోని మానవత్వ విలువలను, నైతిక విలువలను, గుర్తు చేసుకోవడం లేదని అలా శతకాలను మరవడం వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలు కూడా మర్చి పోతున్నారని అన్నారు. తదుపరి పర్యావరణంపై ఉపాధ్యాయులకు సలహాలను ఇచ్చారు. తదుపరి ముఖ్య అతిథిని కళాశాల ప్రిన్సిపాల్ డా, సుధాకర్ రెడ్డి మరియు కలశాల అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా సుధాకర్ రెడ్డి, అధ్యకప బృందం బాల్ రెడ్డి, వినోద్ కుమార్, బసవరాజు లాకే జహంగీర్, మహేష్ మరియు చాత్రోపాధ్యాయులు..

# శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర

## నూతన చైర్మెన్ గా రొంటల వెంకటస్వామి ప్రమాణ స్వీకారం..



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల్లో జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు నూతన చైర్మన్ గా రొంటాల వెంకటస్వామితో పాటు మరో 8 మంది డైరెక్టర్లుగా గా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియమించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేను ఒక పత్రాన్ని అందజేయడంతో



బుగులోని జాతర నూతన కమిటీ గురువారం జాతర ఆలయ ప్రాంగణంలో నూతన చైర్మన్ గా వెంకటస్వామి శ్రీవెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులతో పాటు మండల నాయకుల సమక్షంలో అట్టహాసంగా అభినందనలు శుభాకాంక్షలు మధ్యన చైర్మన్ గా వెంకటస్వామి, ఆలయ కమిటీ డైరెక్టర్లుగా మునిగాల పాపారావు,కడవేన భాస్కర్, మంద శివ పటేల్, చింతల బిక్షపతి, సుంకరి అనిత,సుంకు జితేందర్,కరెట్ల పల్లి రాజేందర్,పూజారి కురుమచలం వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీని ఎమ్మెల్యే గండ్ర నియమించగా వారు తమపై ఉన్న నమ్మకంతో జాతర ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా ఐక్యంగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు చైర్మన్ వెంకటస్వామి పేర్కొన్నారు. కాగా నూతన కమిటీకి సహకరించిన గ్రామ కమిటీ, నాయకుల కు, గండ్ర సత్యనారాయణ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగేటి సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు గంగుల రమణారెడ్డి, ఓబీసీ అధ్యక్షులు పొనుగోటి బ్రహ్మం,మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు,తిరుమలగిరి మాజీ ఎంపీటీసీ గంట గోపాల్, రామన్నగూడెం మాజీ ఎంపీటీసీ శనిగరపు వెంకన్న, జూబ్లీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు చల్ల రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చల్ల గురుగుల సుదర్శన్, గ్రామ కోశాధికారి పల్నాటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాలడుగుగుల మల్లయ్య, వార్డు మెంబర్ గుండెపు మొగిలి,మల్యాల కొమురయ్య, మల్యాల ఓదెలు, మండల తిరుపతి, సుంకర దేవేందర్, మద్ది రాజు, గడ్డం మహేష్ ,రుద్ర బోయిన కుమార్, కుక్కల విష్ణు తదితరులు తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు శాలువాలు కప్పి సన్మానించినారు.

# శ్రీ లంబోదర కల్చరల్ అకాడమి, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల ఆధ్వర్యంలో....

## భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు పురస్కారాలు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం బీరంగూడ గుట్ట ఆలయం వద్ద తేదీ:27-10-2024 రోజున వరల్డ్ కూచిపూడి డే పురస్కరించుకుని భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 108 మంది కళాకారులచే కూచిపూడి బృంద నాట్య ప్రదర్శన నిర్వహిస్తున్నామని మేము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమకరపత్రం ఆవిష్కరించడం జరిగింది. మెదక్ ఎం.పీ రఘునందన్ రావుఅనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ లంబోదర కల్చరల్ సంస్థ ద్వారా భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ గోల్డ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఇంతటి ప్రతిష్టాత్మకంగా లంబోదర కల్చరల్ సంస్థ ప్రతినిధులను అభినందిస్తూ నేటి సమాజంలో భారతీయ సంస్కృతిని భారతీయ కళలను ప్రోత్సహించే విధంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి గొప్ప కార్యక్రమానికి సంతోషం వ్యక్తం



చేస్తూ మీరు నిర్వహించేటువంటి కార్యక్రమానికి తప్పకుండా హాజరైతానని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాట్య విజ్ఞాన్ డా,,కళా అశోక్ నక్క అంతర్జాతీయ కళాకారులు శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల నాట్య మయూరి కే. భవాని,సంస్థ సభ్యులు రవికుమార్,అతిథులు ఆనంద్ కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత మన అందరిదీ

## జిల్లా యువజన అధికారి ఐజయ్య




దోమ, (శుభోదయం న్యూస్):ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా యువజన అధికారి ఐజయ్య అన్నారు.ఈరోజు దోమ మండలంలోని మోత్కూర్, దిర్సంపల్లి మరియు దోమ గ్రామపంచాయతీ పరిధిలోని నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ పై అవగాహన సదస్సు యువతి యువకులకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి శ్రీ ఐజయ్య గారు మాట్లాడుతూ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేయాలని మరియు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని ప్రతి ఆదివారము యువత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మీ గ్రామాలను శుభ్రపరచడం ముందుకు రావాలని మరియు సోషల్ సర్వీస్ లో పాల్గొనాలని సూచించారు. మరియు గ్రామంలోని ప్లాస్టిక్ సేకరణ చేయడం జరిగినది. యువతి యువకులకు మై భారత్ ఈవెంట్ డైరీ, టోపీ మరియు పెన్నులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఎంపీ ఓ సోమలింగం, నెహ్రూ యువ కేంద్ర అకౌంటెంట్ సాయి కృష్ణ, అందరు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది మరియు యువతీ యువకులు పాల్గొనినారు.

# మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన... సిఐ రవికుమార్ ను డిస్మిస్ చేయాలి : సిపిఎం డిమాండ్



పరిగి, (శుభోదయం న్యూస్): హనుమకొండలో బడి నుంచి వచ్చిన బాలికకు చాక్లెట్ ఇస్తానని ఆశ చూపి మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డ వీఆర్ లో ఉన్న సిఐ రవికుమార్ వెంటనే డిస్మిస్ చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో ప్రజలకు,మహిళకు రక్షణగా ఉండవలసిన పోలీస్ అధికారి మైనర్ బాలిక పై తండ్రి వయసు ఉన్న సీఐ రవికుమార్ ఈ రకమైన దురాగతానికి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు.ఇలాంటి కొందరి పోలీస్ అధికారుల వల్ల సమాజం తలదించుకుంటుందని ఆయన అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వము పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ సీఐని వెంటనే డిస్మిస్ చేయాలని, సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటీ)లో




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటీ) ఎంబీఏ, ఎంసిఎ, మరియు ఎం.ఈ /ఎం.టెక్ ప్రోగ్రామ్‌లలో చేరిన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఈరోజు సగర్వంగా సమగ్ర కామన్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ఈ ముఖ్యమైన ఈవెంట్ విద్యార్థులను విద్యా వాతావరణానికి ఓరియంట్ చేయడం మరియు వారి సంబంధిత రంగాల సవాళ్లకు వారిని సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమంలో వెల్స్ ఫార్గో ఇండియాలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న విశిష్ట అతిథి శ్రీ రమేష్‌చంద్ర కేతరాజు పాల్గొన్నారు. టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్‌లో నిష్ణాతుడైన నాయకుడు, శ్రీ కేతరాజు 1993లో పట్టభద్రుడయ్యాడు, సిబిఐటీ పూర్వ విద్యార్థి కూడా. ఈ ఈవెంట్‌లో అతని ఉనికి విద్యార్థులను ప్రేరేపించడమే కాకుండా సిబిఐటీ పెంపొందించే విజయవంతమైన నిపుణుల బలమైన నెట్‌వర్క్‌ను బలోపేతం చేసింది.శ్రీ కేతరాజు తన ప్రధాన ప్రసంగంలో వివిధ పరిశ్రమలలో సాంకేతిక పరివర్తన ప్రభావంపై






అమూల్యమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. నేటి వేగవంతమైన వాతావరణంలో అనుకూలత మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి చెప్పాడు. "భవిష్యత్తు నాయకులుగా, మీరు ఆవిష్కరణలను స్వీకరించాలి మరియు యథాతథ స్థితిని సవాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానించారు, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి సాంకేతికతను ఉపయోగించమని ప్రోత్సహిస్తున్నారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి.నర్సింహులు కూడా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని అభినందిస్తూ, సిబిఐటిలో తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించారు. శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల వాతావరణాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు, విద్యార్థులు తమ అభ్యాసం మరియు పాఠ్యేతర కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని అకడమిక్ అండ్ ఎగ్జామినేషన్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ పాబ్బోజు ప్రారంభించారు, విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి ఇండక్షన్ ప్రోగ్రామ్‌ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈరోజు నేర్చుకున్న పాఠాలను విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయత్నాలకు అన్వయించుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు, డిపార్ట్‌మెంట్ హెడ్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాగా హాజరయ్యారు, సహకారం మరియు సమాజ స్ఫూర్తితో కూడిన ఉత్సాహపూరిత వాతావరణాన్ని సృష్టించారు. ఇండక్షన్ ప్రోగ్రామ్ కొత్త పోస్ట్ గ్రాడ్యుయేట్ కోహోర్ట్‌కు అధికారిక స్వాగతం మాత్రమే కాకుండా సిబిఐటీ కమ్యూనిటీలో నెట్‌వర్కింగ్ మరియు బిల్డింగ్ కనెక్షన్‌లకు ఒక వేదికగా కూడా ఉపయోగపడింది.

# మండలంలో పాఠశాలలు తనిఖీలు



పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్ ): పుల్లలచెరువు మండలం కేంద్రం లో పలు పాఠశాల లో తనిఖీచేసిన మండల విద్యాశాఖ అధికారులు బి.శామ్యూల్ జాన్. మరియు ఎం జే .ఇందిరా ప్రసాద్. గురువారం నాడు మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లోని జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,పాఠశాల రికార్డులను , విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని ,నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు.ఉపాధ్యాయులందరూ శాంప్ 1 యొక్క విద్యార్థుల మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేశారుఉపాధ్యాయుల లెసన్ ప్లాన్లు మరియు విద్యార్థుల వర్క్ బుక్స్ తనిఖీ చేశారు.తనిఖీ చేసిన పాఠశాల వివరాలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఎంపీపీస్ సిద్దేనపాలెం, ఎంపీపీస్ మానేపల్లి ,ఎంపీపీస్ ఇసుక త్రిపురవరం ,ఎంపీపీస్ రెంటపల్లిఈ తనిఖీ లో మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలు బి.శ్యామ్యూల్ జాన్, యం.జె ఇందిరా ప్రసాద్ మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు పట్టణం జేపీ కాలనీలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఎండిఆర్ యువసేన సభ్యుడు ప్రణీత్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం సిబ్బంది మాదిరి పృథ్వి రాజుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై.... వినతిపత్రం అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ



గోదావరిఖనిటౌన్, రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్): అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా ఇండ్ల స్థలాలను అందజేస్తానని, ఒకవేళ ఎవరికైనా రానిపక్షంలో ప్రత్యేక కోటాలో ఒక సంవత్సరం స్థలాన్ని, ఇంకో సంవత్సరం అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, మహిళా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, వైస్ ప్రెసిడెంట్ మాతంగి శివరాజ్,ప్రధాన కార్యదర్శి బోయినిప్రసాద్, సహాయక కార్యదర్శి మహంకాళి సంపత్, కార్యదర్శి పోతుల జాన్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ శ్రీనివాస్, రామగుండం మండల అధ్యక్షుడు మామిడి స్వామి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండల ప్రధాన కార్యదర్శి జెషు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారురాలిగా ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత

## అభినందనలు తెలిపి, సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంపల్లి సతీష్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారురాలిగా ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారురాలిగా ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. శాతవాహన యూనివర్శిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతకు ఇందులో చోటు దక్కింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె 22 ఏళ్లుగా సోషియాలజీ బోధిస్తున్నారు. సూరేపల్లి సుజాత ఉస్మానియా విశ్వ విద్యాలయంలో దళిత మహిళా సాధికారతపై పిహెచ్ చేశారు.కాగా, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారురాలిగా ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జక్రిపోతుల మహేందర్ కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేసి, సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొంరయ్య, కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వంతడుపుల సంపత్, రాష్ట్ర కార్యదర్శి మొగురం రమేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బూతుకూరి కాంత, నాయకులు సొమిడి హరీష్, సంపత్, అశోక్, నాయిని ప్రసాద్, సురేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ని కలవడం జరిగింది



గుమ్మడిదల(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా గుమ్మడి దల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఈ కష్ట కాలంలో మండల అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా అయన ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీష్ రావు గారిని గుమ్మడిదల మండల నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామ నాయకులు, అభిమానులు మర్యాదపూర్వకంగా హరీష్ రావును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తనతో పాటు వచ్చిన వారందరికీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞలు తెలియజేశారు.

# అల్లాదుర్గంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ



అల్లాదుర్గం మండలం, (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని ఐబి చౌరస్తా చామన్ వద్ద వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం గురువారం నాడు భూమి పూజ చేసి ముదిరాజ్ జెండాను ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లు అల్లాదుర్గం ఐబి చౌరస్తా చమాన్ వద్దకు చేరుకొని ముదిరాజులందరూ ముదిరాజ్ జెండాను ఎగురవేసి అక్కడ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎం బేతయ్య, మాజీ ఎంపీటీసీ కే దశరథులు మాట్లాడుతూ ముదిరాజులు ప్రతి గ్రామంలో ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకుంటామని వారు అన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించుకోవచ్చునని పేర్కొన్నారు. ముదిరాజులు డి గ్రూపులో ఉన్నందున ప్రభుత్వ పరంగా సరిగా అభివృద్ధి చెందలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ముదిరాజులను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప ముదిరాజుల ఆర్థిక స్థిగతులను తెలుసుకొని ముదిరాజులను డి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజులు పోరాటాలు చేస్తున్నప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందువల్ల ముదిరాజులు రాజకీయంగా చైతన్య వంతులై పోరాటాలు సాగిస్తే తప్ప తమ హక్కును సాధించుకోలేమన్నారు. ముదిరాజులు అక్షరాస్యతలో వెనుకంజలో ఉన్నారని అందువల్ల ప్రతి ఒక్కరు చదువుకోవాలని అలాంటప్పుడే ముదిరాజులు చైతన్యవంతులై తమ పోరాటాలకు ముందుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు. అన్ని కుల సంఘాలకు న్యాయం జరుగుతుంటే ముదిరాజ్ కుల సంఘాలకు రిజర్వేషన్లు కానీ రాజకీయంగా కానీ సరిగా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల సమస్యలను గుర్తించి ముదిరాజులను డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద త్వరలోనే ముదిరాజు సంఘాల నాయకత్వంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ముదిరాజులతోపాటు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏ వివాదాలపై సుప్రీంకోర్టులో విచారణ




న్యూఢిల్లీ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వివాదాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఇవాళ (బుధవారం) విచారణ జరిగింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ప్రత్యేక బెంచ్ వాదనలు విన్నది. ఈ కేసు తదుపరి విచారణను రేపు (గురువారం) మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తూ బెంచ్ నిర్ణయించింది. కాగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎలక్ట్రోరల్ జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ కోసం గతంలో జస్టిస్ ఎల్ నాగేశ్వరరావును సుప్రీంకోర్టు నియమించింది. హెచ్‌సీఏకి ఎన్నికలు నిర్వహించడమే కాకుండా.. నిర్వహణపై సిఫార్సులు చేయాలని జస్టిస్ ఎల్ నాగేశ్వరరావుకు సూచించింది. అయితే హెచ్‌సీఏ సభ్యుల్లో ఎక్కువ మంది కుటుంబ సభ్యులేనని ఆయన చేసిన సిఫార్సుపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. వారి పిటిషన్లపైనే ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతోంది. కాగా హెచ్‌సీఏలో కుటుంబ సభ్యులే ఎక్కువ మంది మెంబర్లుగా ఉన్నారని సుప్రీంకోర్టు దృష్టికి జస్టిస్ నాగేశ్వరరావు తీసుకెళ్లారు. కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉండడంతో హెచ్‌సీఏ ఎన్నికల నిర్వహణలో పలు అంశాలు ప్రభావితం అవుతున్నాయని ఆయన చెప్పారు. అయితే మెంబర్లు మాత్రం ఈ వాదనను వ్యతిరేకిస్తున్నారు.

## మీ నుంచి మేము కోరుకునేది అదే
## రష్యా, చైనా సమక్షంలో తేల్చి చెప్పిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్నారు. ప్రతిష్ఠాత్మకమైన బ్రిక్స్ అత్యున్నత సమావేశంలో పాల్గొనడానికి మంగళవారం ఉదయమే ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు. మధ్యాహ్నానికి కజాన్‌కు చేరుకున్నారు. బ్రిక్స్ సమ్మిట్‌కు ఆతిథ్యాన్ని ఇస్తోంది ఈ నగరమే. బెల్జియం, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలకు బ్రిక్స్‌లో సభ్యత్వం ఉంది. ఆయా దేశాల పేర్లల్లో తొలి అక్షరాన్ని తీసుకుని దీనికి ఈ పేరు పెట్టారు. ఇరాన్, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, టర్కీ దేశాలు ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నాయి. ఈ సారి ఈ సమావేశానికి రష్యా వేదిక. ఇది 16వ సమ్మిట్. బ్రిక్స్ ప్లీనరీ కొద్దిసేపటి కిందటే ఆరంభమైంది. ప్రధాని మోదీ, రష్యా, చైనా అధినేతలు వ్లాదిమిర్ పుతిన్, గి జిన్‌పింగ్ సహా ఆయా దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు ఇందులో పాల్గొన్నారు. పుతిన్ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం జిన్‌పింగ్ మాట్లాడారు. లెబనాన్, గాజాలపై ఇజ్రాయెల్ సాగిస్తోన్న యుద్ధంపై మాట్లాడారు. కాల్పులు విరమణను ప్రకటించాలంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు. హిందీలో ప్రసంగించారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధం గురించి ప్రస్తావించారు. భారత్ శాంతిని మాత్రమే కోరుకుంటోందని తేల్చి చెప్పారు. కొన్ని దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడటం ప్రపంచ శాంతికి శ్రేయస్కరం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలను తాము కోరుకోబోమని, ఎలాంటి సమస్యలనైనా శాంతియుతంగా చర్చించుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చనీ పునరుద్ఘాటించారు. శాంతియుత చర్చలకు భారత్ ఎప్పుడూ ముందు ఉంటుందని, వాటికే తమ మద్దతు ఇస్తామనీ స్పష్టం చేశారు. యుద్ధాల వల్ల ఆయా దేశాలు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతాయని, వాటి దుష్ప్రభావం ప్రపంచవ్యాప్తంగా పడుతుందని మోదీ పేర్కొన్నారు. బ్రిక్స్ అనేది విభజనను ఎప్పటికీ కోరుకోదని, ఐకమత్యానికి, ఏకత్వానికీ మద్దతు ఇస్తుందనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచ దేశాలకు చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహకారాన్ని అందించే దేశాల వైఖరిని మోదీ తప్పు పట్టారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడానికి బ్రిక్స్ సభ్య దేశాల మధ్య సహకారం అవసరమని చెప్పారు. ప్రపంచానికి పెను సవాల్ విసురుతున్న ఉగ్రవాద నిర్మూలన విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదని కుండబద్దలు కొట్టారు. సైబర్ సెక్యూరిటీ అంశాన్నీ మోదీ ప్రస్తావించారు. సురక్షితమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం కొత్తగా కొన్ని మార్గదర్శకాలను ప్రపంచ దేశాలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొత్త భాగస్వామ్య దేశాలను బ్రిక్స్‌లో చేర్చుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు.

# షేర్ల వివాదం..
## నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌కు జగన్ రెడ్డి ఫిర్యాదు



**అమరావతి,:** వైసీపీ చీఫ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తల్లి విజయలక్ష్మి.. సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో ఆస్తుల వివాదం ఉన్నట్టు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ కారణంగానే అన్నకు దూరంగా జరిగిన షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు కూడా వార్తలొచ్చాయి. ఈ ఆస్తుల వివాదం నిజమేనని తాజాగా నిర్ధారణ అయింది. ఆస్తుల వివాదంపై జగన్.. నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ ఫిర్యాదు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. క్లాసిక్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ భారతీ రెడ్డి పేర్లతో ఐదు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్ షర్మిలా రెడ్డి, వైఎస్ విజయ రాజశేఖర్ రెడ్డితో పాటు జనార్దన్ రెడ్డి చాగరి, యశ్వంత్ రెడ్డి కేతిరెడ్డి, రీజనల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తెలంగాణను ప్రతివాదులుగా పేర్కొన్నారు. గత నెల 3న ఒకటి, 11న మూడు, ఈ నెల 18న ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. 2019 ఎంవోయూ ప్రకారం విజయలక్ష్మి, షర్మిలకు కంపెనీ షేర్లు కేటాయించామని, అయితే, వివిధ కారణాలతో కేటాయింపులు జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ షేర్లను ఇప్పుడు విత్ డ్రా చేసుకోవాలని నిర్ణయించినట్టు పేర్కొంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆగస్టు 21 సెప్టెంబరు 3 నాటి పిటిషన్‌కు సంబంధించి రాజీవ్ భరద్వాజ్, సంజయ్‌కి నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణ నవంబరు 8కి ట్రైబ్యునల్ వాయిదా వేసింది. జగన్ తరపున వై.సూర్యనారాయణ వాదనలు వినిపిస్తున్నారు. తల్లి, సోదరితో ఆస్తుల వివాదానికి సంబంధించి విభేదాలు ఉన్నట్టు వార్తలు వస్తున్నా అవన్నీ ఇప్పటివరకు పుకార్లుగానే మిగిలిపోయాయి. ఇప్పుడీ పిటిషన్ల దాఖలు విషయం బయటకు రావడంతో అవి నిజమేనని నిర్ధారణ అయింది.

## ఆ మర్డర్ వెనుక ఎవ్వరు ఉన్నా వదిలి పెట్టేది లేదు



జగిత్యాల మర్డర్ దురదృష్టకరమని మంత్రి శ్రీధర్ బాబు విచారం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల ఘటనను ఖండించారు. జీవన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, సీనియర్ కాంగ్రెస్ నేత కావడంతో జీవన్ రెడ్డి బాధలో ఉన్నారన్నారు. గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని పీసీసీ అధ్యక్షుడు, మహేష్ కుమార్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. హత్య ఘటనపై విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డీజీపీకి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. పార్టీ పరంగా సమన్వయం చేయాలని పీసీసి అధ్యక్షుడు నాకు చెప్పారు.. జీవన్ రెడ్డితో నేను మాట్లాడానని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరపాలని జీవన్ రెడ్డి కోరారని.. జగిత్యాల మర్డర్ వెనుక ఎవ్వరు ఉన్నా వదిలి పెట్టేది లేదన్నారు. అంతకుముందు ఆయన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. జీవో నెంబర్ 46 తో ఇబ్బందులు పడుతున్న పోలీస్ అభ్యర్థులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. సీఎస్ తో మాట్లాడిస్తా. అపాయింట్మెంట్ ఇప్పిస్తా మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని హామీ ఇచ్చారు. వికలాంగులు, వీఆర్ఏ, డీఎస్సీ అభ్యర్థులు, తదితర సంఘాల ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తులు అందజేశారు.

# మళ్లీ బిగుసుకుంటున్న హుస్నాబాద్ పిడికిళ్లు!

శాతవాహనులు, రాష్ట్రకూటులు, మొఘలులు, కాకతీయుల పాలనలో హుస్నాబాద్ కీర్తి మకుటంగా నిలిచింది. ఢిల్లీ రాజులపై తిరగబడిన సర్వాయి పాపన్నను కడుపుల దాచుకుంది. రాజుల కాలంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ హుస్నాబాద్ ఓ పెద్ద రాజకీయ అడ్డా. రాజకీయ కేంద్రంగా, విప్లవ పోరాటాల నిలయంగా చాలా కాలం పాటు తెలుగునాట అనేక పరిణామాలను ప్రభావితం చేసింది. గడిచిన కొన్ని దశాబ్దాలుగా హుస్నాబాద్ ప్రభావం తగ్గింది. రాష్ట్ర విభజన తర్వాత కనీసం సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతంగా కూడా ప్రాభవం పెంచుకునే ప్రయత్నమే జరగలేదని, అభివృద్ధి ముద్ర కూడా కనిపించలేదనే అభిప్రాయం ఉంది. పదేండ్ల అరాచకాన్ని ధిక్కరించిన ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ ప్రాంతం ఎర్రజెండా పోరాటాలు, ప్రజా ఉద్యమాలకు కేంద్ర బిందువై ఖండాంతర ఖ్యాతిని గడించింది. ఇక్కడి గడ్డ మీద పట్టు నిలుపుకొంటే చాలు రాజకీయంగా ఓ మెట్టుపైన ఉండవచ్చని పార్టీలన్నీ భావించిన రోజులు కూడా ఉన్నాయి. బానిసత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ఈ గడ్డపై బీఆర్ఎస్ వచ్చి ఆనాటి గురుతులను చెరిపేసింది. కరీంనగర్ జిల్లాలో ఉన్న ఈ ప్రాంతాన్ని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లాలో కలిపారు. సరిహద్దులు చెరిగిపోయి అభివృద్ధీ మసకబారింది. గత ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహించిన జిల్లాలో కలిసినా ఆ ప్రతిష్టకు తగ్గట్టుగా అభివృద్ధి చెందలేదు. దొరతనపు పాలనతో ప్రజల్లో అసంతృప్తి జ్వాలలు రగిలాయి. బిగుస్తున్న పిడికిళ్లకు బేడీలు వేశారు. మోసాలను ఎత్తిచూపే వేళ్లను విరిచేశారు. లాఠీలతో వెన్ను విరిచి నోళ్లు మూయించారు.

### జిల్లాల పునర్విభజన చేసి..

ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు ముందు, ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలు ఉండేవి. 2014లో పది జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. జిల్లాల భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా పాలనకు ఇబ్బందులున్నాయని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సీఎస్ అధ్యక్షతన కమిటీ వేసి జిల్లాల పునర్విభజన చేపట్టింది. కొన్ని జిల్లాల్లో జిల్లా కేంద్రాలు, ముఖ్య పట్టణాలకు చేరుకోవాలంటే దాదాపు 200 నుంచి 250 కిలో మీటర్ల వరకూ ప్రయాణించాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులు అధిగమించేందుకని చెబుతూ కేసీఆర్ అప్పటివరకు ఉన్న జిల్లాల పునర్విభజన చట్టం, 1974కు మార్పులు చేస్తూ బిల్లు నంబర్14ను తీసుకొచ్చారు. 2016 అక్టోబరులో 30 జిల్లాలు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సంఖ్య కేసీఆర్‌కు కలిసి రావడంలేదని మళ్లీ వనపర్తి, ములు గు, జోగులాంబ గద్వాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేసి జిల్లాల సంఖ్యను 33కు పెంచుకున్నారు. రెవెన్యూ డివిజన్ల సంఖ్య 74కు చేరడంతో పాటు రెవెన్యూ మండ లాలు 612కు పెరిగాయి. అయితే వీటిని అశాస్త్రీయంగా విభజించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### రాజకీయ ప్రయోజనం కోసం..

కేసీఆర్ తన రాజకీయ ప్రయోజనం కోసం హుస్నాబాద్‌ను మూడుముక్కలు చేసి దెబ్బతీశారు. ఇక్కడ సీపీఐ, కాంగ్రెస్ బలంగా ఉండడంతో వాటిని బలహీనపరిచేందుకు కరీంనగర్ జిల్లాలో ఉన్న ఈ ప్రాంతాన్ని సిద్దిపేట జిల్లాలో కలిపారు. సిద్దిపేటలో మెడికల్ కాలేజీ



ఏర్పాటు కావాలంటే గిరిజన జనాభా ఉండాలని, హుస్నాబాద్ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా ఉండడంతో ఈ ప్రాంతాన్ని అటు కలుపుకొని లబ్ధిపొందారు. బెజ్జంకి మండలం తోటపల్లికి చెందిన తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండడంతో ఆయనను నాన్ లోకల్ అనకుండా ఉండేందుకు దూరంగా ఉన్న బెజ్జంకిని కూడా సిద్దిపేటలో కలుపుకున్నారు. ఈ ప్రాంతాన్ని కరీంనగర్ లోనే కొనసాగించాలని ఇక్కడి ప్రజలు ఆందోళనలు చేసినా పట్టించుకోలేదు. 39 కిలోమీటర్ల దూరం ఉన్న జిల్లా కేంద్రం కరీంనగర్‌కు రవాణా ఈజీగా ఉండేది. 50 కిలోమీటర్లున్న సిద్దిపేట ఎడమచేయిలాగా కావడంతో పాటు పరిపాలనాపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రభుత్వ ఆఫీసులు సంగారెడ్డిలో ఉండడంతో ప్రజలు అంత దూరం వెళ్లేందుకు ఇబ్బందిపడుతున్నారు. దీనికి తోడు నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉంది. నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలు సిద్దిపేట జిల్లాలో ఉండగా, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, వేలేరు మండలాలు హనుమకొండలో ఉన్నాయి. చిగురుమామిడి, సైదాపూర్ మండలాలు కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో కలుపుకున్న బెజ్జంకి మానకొండూరు నియోజకవర్గంలో ఉంది. ఇలా జిల్లాలు, మండలాల వి?భజన అశాస్త్రీయంగా ఉందని, అవసరానికి తగ్గట్టుగా జరగలేదని విమర్శలు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు.

### ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా..

ఎన్నికల ముందు వరకు మండలాల విభజన చేసుకుంటూ వెళ్లారు. ఇక్కడ కొత్తగా అక్కన్నపేట, వేలేరు మండలాలు ఏర్పాటు చేసినా ప్రభుత్వ ఆఫీసులను నిర్మించలేదు. అక్కన్నపేటలో వెలమదొరల ఆధిపత్యం ఉండేది. దానిని తిరిగి పొందేందుకే మండలంగా మార్చారు. ధరణిని తీసుకొచ్చి ఇక్కడి పేదల భూములన్నీ దొరల పరం చేశారు. సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న జిల్లాలో విలీనమైనా అందుకు తగినట్టుగా హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందలేదు. తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు నినాదంగా మారిన శ్రీరాంసాగర్ వరదకాల్వ (ఇప్పటి గౌరవెల్లి ప్రాజెక్టు) నిర్మాణంపై తీవ్ర నిర్లక్ష్యం చేశారు. నిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వకుండా, పోలీసులతో కొట్టించి, వాళ్ల ఇండ్లను కూల్చేసి బలవంతంగా వెళ్లగొట్టారు. కేసీఆర్‌తో పాటు ఆయన అల్లుడు, కొడుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతాల్లో ప్రాజెక్టులను పూర్తిచేసుకున్నారు. ఇక్కడి ఎల్లమ్మ చెరువును, ఎల్లమ్మగుడిని డెవలప్ చేయలేదు. మరో వేములవాడగా తీర్చిదిద్దేందుకు ఆస్కారమున్న పొట్లపల్లిలోని రాజన్న ఆలయాన్నీ పట్టించుకోలేదు. పేరెన్నిన కొత్తకొండ ఈరన్న గుడిపైనా నిర్లక్ష్యమే చేశారు. పాపికొండలను పోలిన మహాసముద్రంగండి, లోకల్ నయగారాగా చెప్పుకునే రాయికల్ జలపాతాన్నీ పట్టించుకోలేదు. చరిత్రకు ఆనవాలుగా మిగిలిన సర్వాయి పాపన్న కోటనూ అభివృద్ధి చేయలేదు. విద్యా, వైద్యాన్నీ నిర్లక్ష్యం చేశారు. సర్వాయిపేట సమీపంలో దాదాపు 20 కిలోమీటర్ల పొడవున వ్యాపించి ఉన్న ఎత్తైన గుట్టలను పట్టించుకోలేదు.

### ఏడాది కావస్తున్నా కరీంనగర్‌లో కలుపలే..!

తెలంగాణలో జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలకు సంబంధించి మార్పులు చేర్పులు ఉంటాయని స్పష్టమవుతున్న తరుణంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హుస్నాబాద్‌ను పూర్వపు కరీంనగర్ జిల్లాలో కలుపుతరా? జిల్లాగా మార్చుతరా? అనే చర్చ మొదలైంది. ఎన్నికలకు ముందు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర ద్వారా హుస్నాబాద్ వచ్చి కేసీఆర్ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్‌లో కలుపుతామని ఇక్కడి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హామీ ఇచ్చారు. దీంతో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతామన్న హామీపై నోరెత్తకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి రేగుతోంది. ఆ మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు.

### జిల్లా చేయడానికి తగిన వనరులు..

అయితే దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. ఇదే జరిగితే పార్లమెంటరీ నియోజకవర్గాల సరిహద్దులు మరోసారి మారతాయి. కరీంనగర్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల కూడలిలో ఉన్న హుస్నాబాద్ ఆ జిల్లాలకు దాదాపు సమాన దూరంలో ఉంది. భౌగోళికంగానూ పెద్ద విస్తీర్ణం కలిగి ఉంది. జిల్లా కేంద్రం చేసేందుకు తగిన వనరులూ ఉన్నాయి. సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో గానీ, రేణుకాఎల్లమ్మ పేరుతో గానీ, పీవీ నరసింహారావు పేరుతో గానీ హుస్నాబాద్‌ను జిల్లా చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. హుస్నా బాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, వేలేరుతోపాటు కొత్తగా రామ వరం, ఇందుర్తి లేదా నవాబుపేట, వంగరను మండలాలు చేసి హుస్నాబాద్‌ను జిల్లాగా మార్చాలంటున్నారు. లేకపోతే ఇదే మండలాలతో కరీంనగర్‌లో కలుపుతూ హుస్నా బాద్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉంచుతూ, ఇక్కడ సబ్ కలెక్టర్ ఆఫీసును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కూడా కొందరు ముందుంచుతున్నారు. అయితే ప్రభుత్వం హుస్నా బాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలుపుతుందా? జిల్లాగా మార్చుతుందా? అనేది వేచిచూడాలి.

# మహా ఎన్నికల పర్వం




దేశంలో అసెంబ్లీ స్థానాల సంఖ్యాపరంగా రెండో అతిపెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో ఎన్నికల పర్వానికి తెరలేచింది. 403 శాసన సభాస్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ తర్వాత 288 స్థానాలతో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. దీంతో మహారాష్ట్ర ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనికి తోడు రెండు ప్రధాన కూటముల మధ్య ఈ మహా యుద్ధం జరగనుండడం విశేషం. మహారాష్ట్ర ఎన్నికల పోరు ఈ ఏడాది అత్యంత ఉత్కంఠగా సాగనుంది. రాష్ట్ర రాజకీయాలు గత 5 సంవత్సరాలలో చాలా గందరగోళాన్ని చవిచూశాయి. మిత్రపక్షాలు రాజకీయ శత్రువులుగా మారడం, మధ్యలో విడిపోయిన పార్టీలు మారిన అధికార సమీకరణాలకు దారితీస్తున్నాయి. అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడిలకు ఈ ఎన్నికలు కీలకం. శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలకు ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. బీజేపీ, శివసేన, ఎన్సీపీ, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్ చంద్ర పవార్), కాంగ్రెస్‌కు ఇది అగ్ని పరీక్షే. చీలిక రాజకీయాలకు, మరాఠా కోటా రిజర్వేషన్ల అంశానికి, ప్రతిపక్ష పోరాటానికి ఈ ఎన్నికలు పరీక్షగా నిలవనున్నాయి.

### గత ఐదేళ్లలో ఎన్నో పరిణామాలు!

మహారాష్ట్ర రాజకీయాల్లో గడిచిన ఐదేళ్లలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా, దశాబ్దాలుగా తమ పార్టీల్లో ఏకఛత్రాధిపత్యం వహించిన పవార్, ఠాక్రే కుటుంబాలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి. పార్టీలను చీల్చి శివసేన, ఎన్సీపీల అధికారిక హోదాను దక్కించుకున్న ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకూ కీలకంగా నిలవనున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీకి 105, శివసేనకు 56 సీట్లు దక్కాయి. ఎన్సీపీ 44, కాంగ్రెస్ 54 సీట్లలో గెలిచాయి. ముఖ్యమంత్రి పదవి విషయంలో విభేదాలు తలెత్తడం వల్ల సిద్ధాంతపరంగా తన బద్ధ శత్రువులైన కాంగ్రెస్, ఎన్సీపీతో శివసేన జట్టు కట్టింది. ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 2022లో శివసేన నేత ఏక్‌నాథ్ షిండే అనూహ్యంగా పార్టీని చీల్చి బీజేపీతో జట్టు కట్టారు. కాషాయ పార్టీ మద్దతుతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మరుసటి ఏడాది ఎన్సీపీలోనూ చీలిక వచ్చింది. శరద్ పవార్‌తో విభేదించి అజిత్ పవార్ మహాయుతి కూటమిలో 40 మంది ఎమ్మెల్యేలతో చేరారు. ఉపముఖ్యమంత్రి అయ్యారు. అందువల్ల మహాకూటమి బలం ప్రస్తుతం 162 కాగా, మహావికాస్ అఘాడీ కూటమికి 105 సీట్ల బలం ఉంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతుతో తమవే అసలైన శివసేన, ఎన్సీపీ అని శిందే, అజిత్ పవార్ అసెంబ్లీలో నిరూపించుకున్నా, ప్రజా కోర్టులో ఎవరికి మద్దతుందనేది ఇప్పుడు తేలనుంది.

### తేలిపోనున్న బలాబలాలు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ, శివసేన, ఎన్సీపీ ఆధ్వర్యంలోని మహాయుతి, శివసేన (ఉద్ధవ్), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) ఆధ్వర్యంలోని మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) మధ్యే సాగనున్నాయి. రెండు కూటములు ఇంకా సీట్ల సర్దుబాటుపై నిర్ణయం తీసుకోలేదు. ఇరు కూటముల మధ్య రాజకీయ మైత్రి సంఖ్యా బలాబలాలు రాజకీయ, ప్రాంతీయ, సామా జిక సమీకరణాలు, వంటివి అత్యంత ఆసక్తిగా మారా యి. ఎన్సీపీ, శివసేనల్లో ఏర్పడిన చీలిక కారణంగా అరడజను మందికిపైగా కీలక నేతల భిన్నమైన రాజకీయాలు, మరాఠా కోటా ప్రకంపనలు, పార్లమెంటు ఎన్నికల్లో పుంజుకుని దూకుడు మీదున్న విపక్షం, గత ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలు వంటివి ప్రస్తుత ఎన్నికలను శాసించనున్నాయి. 2022లో చీలిపోయిన శివసేన, ఏడాది కిందట ముక్కలైన ఎన్సీపీలు చెరో కూటమిలో ఉన్నాయి. ఇప్పుడు ఆయా చీలిక పార్టీల బలాబలాలు తాజా ఎన్నికలతో తేలిపోతున్నాయి.

### లోక్‌సభ ఫలితాలతో బీజేపీలో కలవరం

ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 48 స్థానాలకు గాను మహాయుతి 17 స్థానాలకే పరిమితం కాగా, ఎంవీఏ మాత్రం 30 స్థానాలు దక్కించుకుని సత్తా చాటింది. ఈ పరిణామం సహజంగానే బీజేపీ నేతృత్వంలోని కూటమిని కలవరపెడుతోంది. లోక్‌సభ ఫలితాలు ఎంవీఏకి అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ మహాయుతిని ఓడించగలననే ఆశ, విశ్వాసాన్ని అందించాయి. కానీ హర్యానా ఎన్నికల ప్రకారం, లోక్ సభ విజయం రాష్ట్ర ఎన్నికల్లో విజయం గ్యారెంటీ కాదు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు అన్ని వర్గాలను తమవైపు తిప్పుకునే పనిలో పడింది. ఇది హర్యానా బీజేపీ విజయగాథను ప్రతిబింబించగలదా? లేదా అనేది నవంబర్ 23న తేలనుంది.

# అధిక జనాభా వరమా!



కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్థంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈ చర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ. అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్థవంతంగా ఉంటుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం. ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది. జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట! దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది. ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు. రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది. దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ! దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువు కోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కార ణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటం న్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే. మరికొందరు నేతలు జనాభా పెంచమంటూ ముసిముసి నవ్వులతో సభల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయం వారిదే కావటం కీలకం. అసలు పునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీలనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.

# లారెన్స్ బిష్ణోయ్ లింక్స్.. కెనడా ఆరోపణల్లో కీలక విషయాలు..



ఇంటర్నెట్ డెస్క్: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు భారతదేశం గురించి రహస్య సమాచారాన్ని, కెనడాలో భారత జోక్యంపై అమెరికా వార్తాపత్రికతో పంచుకున్నారు. కెనడా జాతీయ భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్ అమెరికా మీడియాకు తెలియజేసినట్లు కెనడా మంగళవారం నివేదించింది. కెనడియన్ ఫెడరల్ పోలీసులు ఆరోపించిన కొన్ని రోజులకు ముందే సమాచారాన్ని అందించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యం గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో కెనడాలోని భారత దౌత్యవేత్తలకు సంబంధం ఉందని ఆ దేశ పీఎం జస్టిన్ ట్రూడోతో పాటు అక్కడి ప్రభుత్వం ఆరోపించింది. అయితే, ఎలాంటి సాక్ష్యాలు లేకుండా, భారత ప్రభుత్వం ఖలిస్తానీ మద్దతుదారుల్ని లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించింది. ఈ ఆరోపణలకు బలమైన సాక్ష్యాలు లేవని స్వయాన కెనడా పీఎం ట్రూడోనే వెల్లడించాడు. భారత్ గత ఏడాదిగా సాక్ష్యాలు సమర్పించాలని కెనడాని కోరుతోంది. కెనడా వార్తాపత్రిక ది గ్లోబ్ అండ్ మెయిల్ చెబుతున్న దాని ప్రకారం.. నథాలీ డ్రౌయిన్‌తో పాటు గ్లోబల్ అఫైర్స్ డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ వాషింగ్టన్ పోస్టుతో మాట్లాడినట్లు తెలిపింది. కెనడాలో భారత జోక్యంతో పాటు సెప్టెంబర్ 2023న సిక్ లీడర్, ఖలిస్తానీ ఉద్యమంతో సంబంధం కలిగి ఉన్న సుఖ్‌దూల్ గిల్ హత్యలో భారత జోక్యం గురించి మాట్లాడినట్లు తెలిసింది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోని సర్రేలో హత్య జరిగిన తర్వాత గిల్ హత్య జరిగింది. అయితే, తాము ఎలాంటి సమాచారం పంచుకోలేదని వారిద్దరు చెప్పారు.

# ఉగ్రవాదంపై దేశాలు కలిసి పోరాడాలి.. బ్రిక్స్ సదస్సులో మోడీ పిలుపు



**న్యూఢిల్లీ,:** ఉగ్రవాదంపై అన్ని దేశాలు కలిసి పోరాడాలని బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. రష్యాలోని కజాన్‌లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్‌పై ప్రశంసలు కురిపించారు. బ్రిక్స్ సమావేశాన్ని పుతిన్ విజయవంతంగా నిర్వహించారంటూ కొనియాడారు. భవిష్యత్‌లో బ్రిక్స్ మరింత పటిష్టమైన వేదిక అవుతుందని ఆకాంక్షించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిపై బ్రిక్స్ దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచంలో 40 శాతం జనాభాకు బ్రిక్స్ ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని భారత్‌లో చేపట్టినట్లు గుర్తుచేశారు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండటం సరికాదని.. ఉగ్రవాదంపై అన్ని దేశాలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన మద్దతు అవసరమని.. ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదన్నారు. అలాగే గ్లోబల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సంస్కరణలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇక బ్రిక్స్ దేశాలు లోకల్ కరెన్సీ ద్వారా వ్యాపారం చేసుకోవడాన్ని ప్రోత్సహించాలని ప్రధాని మోడీ కోరారు. ద్రవ్యోల్బణం, ఆహార భద్రత, సైబర్ బెదిరింపులు వంటి ప్రపంచ సవాళ్లను గురించి కూడా మోడీ ప్రస్తావించారు. "ద్రవ్యోల్బణాన్ని నిరోధించడం, ఆహారం మరియు ఇంధన భద్రత, ఆరోగ్య భద్రత మరియు నీటి భద్రతను రక్షించడం ప్రపంచంలోని అన్ని దేశాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలు" అని మోడీ పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్‌స్టిట్యూషన్‌లలో సంస్కరణల కోసం బ్రిక్స్ భాగస్వాములు సమిష్టిగా తమ గళాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. సురక్షితమైన కృత్రిమ మేధస్సుతో పాటు సైబర్ భద్రత కోసం ప్రపంచ నిబంధనల కోసం దేశాలు కృషి చేయాలన్నారు.

# మిస్టరీగా మారిన.. షేక్ హసీనా 'రాజీనామా లేఖ'!



ఇంటర్నెట్ డెస్క్: బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆగ్రహానికి గురైన షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి దేశం వీడాల్సి వచ్చింది. అక్కడ తాజాగా మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే, ఈసారి మాత్రం దేశాధ్యక్ష పదవి నుంచి మొహమ్మద్ షహాబుద్దీన్ వైదొలగాలని డిమాండు చేస్తూ అధ్యక్ష భవనం 'బంగాభబన్'ను ఆందోళనకారులు చుట్టుముట్టారు. ఇందుకు షేక్ హసీనా 'రాజీనామా లేఖ' కారణమయ్యింది. ఆ లేఖ గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు తాజా దుమారానికి తెరలేపాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..! బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షహాబుద్దీన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఆ రోజు షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసినట్లు విన్నాను. అయినప్పటికీ దానిని ధ్రువీకరించేందుకు రాజీనామా లేఖ సహా నా దగ్గర ఎటువంటి ఆధారాలు లేవు. ఎంత ప్రయత్నించినా ఆ లేఖ లభ్యం కాలేదు. బహుశా లేఖ ఇచ్చేందుకు ఆమె (షేక్ హసీనా)కు సమయం ఉండకపోవచ్చు" అని పేర్కొన్నారు. ఇదే విషయంపై సైన్యాధిపతిని వాకబు చేయగా అక్కడ నుంచీ ఇదేవిధమైన సమాధానం వచ్చిందన్నారు. హసీనాను దించేయడం వెనక కుట్ర: యూనస్ సంచలన వ్యాఖ్యలు హసీనా రాజీనామా లేఖ గురించి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై తాత్కాలిక ప్రభుత్వం అసహనం వ్యక్తం చేసింది. అధ్యక్షుడు విరుద్ధ ప్రకటనలు చేశారని ప్రస్తుత ప్రభుత్వ న్యాయ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ పేర్కొన్నారు. "తన వద్ద హసీనా రాజీనామా లేఖ లేదని అంటున్నారు. ఆగస్టు 5న త్రివిధదళాధిపతుల సమక్షంలో జాతినుద్దేశించిన ప్రసంగంలో హసీనా రాజీనామా చేశారని.. తాను ఆమోదించానని అధ్యక్షుడు చెప్పారు. ఇప్పుడు మాత్రం తనవద్ద ఆ లేఖ లేదని చెబుతున్నారు" అని చెప్పారు. ఇదిలాఉంటే, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలతో బంగ్లాదేశ్ ఇటీవల అట్టుడుకిపోయింది. అవి హింసాత్మకంగా మారడం, దాదాపు 300 మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో షేక్ హసీనా అధికార నివాసాన్ని ఆందోళనకారులు ముట్టడించారు. దీంతో ఆగస్టు 5న దేశాన్ని వీడిన హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందారు. అనంతరం బంగ్లాలో కొత్త ప్రభుత్వం ఏర్పడి.. పరిస్థితులు కుదుటపడుతోన్న సమయంలోనే హసీనా రాజీనామా గురించి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆందోళనలకు కారణమయ్యాయి.ఎ

# నాంపల్లి స్పెషల్ కోర్టుకు కేటీఆర్



**హైదరాబాద్, :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కేటీఆర్ నాంపల్లి కోర్టులో కొండా సురేఖ పై పరువు నష్టం దావా వేశారు. పరువు నష్టం దావా పై తాజాగా నాంపల్లి స్పెషల్ కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు జగదీశ్ రెడ్డి, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్ ఉన్నారు. ఇటీవలే సినీ నటులు నాగచైతన్య-సమంత విడాకులకు కారణం కేటీఆర్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు కొండా సురేఖ. పలువురు హీరోయిన్ల ఫోన్లను ట్యాపింగ్ చేశారని.. కేటీఆర్ వల్లనే కొంత మంది హీరోయిన్లు త్వరగా పెళ్లి చేసుకున్నారని తెలిపారు. మరోవైపు పలువురికి డ్రగ్స్ అలవాటు చేసింది కూడా కేటీఆర్ అంటూ మండిపడ్డారు. సినీ ఇండస్ట్రీ వాళ్ల జీవితాలతో ఆడుకొని.. వాళ్లను బ్లాక్ మెయిల్ చేసింది కేటీఆర్ కాదా..? అంటూ ఆమె ప్రశ్నించారు. మరోవైపు కొండా సురేఖ వ్యాఖ్యలపై పలువురు సినీ ప్రముఖులు కూడా స్పందించారు. మాకు సంబంధం లేని వ్యవహారంలో మమ్ముల్ని ఎందుకు లాగుతున్నారని కేటీఆర్ అడిగారు. కొండా సురేఖ పై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు కేటీఆర్.

# ప్రత్యక్ష నిరసనోద్యమమే పరిష్కారం!

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలో, ప్రపంచవ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా మారిన పేరు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా. ఆయన అకస్మాత్తుగా, అకాల మరణం పొందిన నాటి నుండి నేటి వరకు సంతాప సభలు సమావేశాలు ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. దిన పత్రికల్లో, టీవీ ఛానళ్లలో, సోషల్ మీడియాలో చర్చ జరుగుతూనే ఉంది. ఆయన అకాల మరణంపైన, ఆయన ఔన్నత్యంపైన, పాలకులపైన, న్యాయస్థాన తీర్పులపైన విశ్లేషణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే వ్యవస్థను పోస్టుమార్టం చేసినంత పని చేస్తున్నారు. మేధావులు, రాజకీయ నాయకులు, వివిధ వర్గాల ప్రజలు చర్చోపచర్చలు చేస్తున్నారు. ఒక రకంగా ఇదంతా మంచి పరిణామమే. కానీ, సాయిబాబా పనిచేసిందీ, కోరుకున్నదీ ఇందుకోసం మాత్రమే కాదు. ప్రత్యక్ష నిరసన, ఉద్యమ కార్యాచరణ అనివార్యతను గుర్తించి నడుచుకోవడం పౌర సమాజం బాధ్యత. నిజాలు చెప్పినందుకు, అమాయకులకు అండగా నిలిచినందుకు, యువతను చైతన్యపరచినందుకు, జాతి విముక్తి కోసం పోరాడినందుకు, స్వాతంత్ర అభిలాష వ్యక్త పరిచినందుకు పాలకులు కక్ష కట్టడం, బలి తీసుకున్న ఘటనలు చరిత్రలో అడుగడుగునా కనిపిస్తాయి. సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రచారం చేసినందుకు బ్రూనోను పలు చిత్రహింసలకు గురి చేసి సజీవ దహనం చేశారు. మూఢనమ్మకాలను ప్రశ్నించి, జ్ఞాన మే ధర్మమని యువకులను చైతన్యపరచినందుకు సోక్రటీసుకు విషమిచ్చి చంపారు. బానిసల విముక్తి కోసం తిరుగుబాటు చేసిన నాయకుడు స్పాటకస్‌ను శిలువ వేసి చంపారు. ఆదివాసుల, మూలవాసుల స్వాతంత్ర్య కాంక్ష కోసం ఉద్యమించిన కొమురం భీం, రాంజీ గోండు, సీతారామరాజులను చంపేశారు. భగత్ సింగ్ ఆజాద్ సుఖదేవ్‌లను చెరసాల పాలు చేసి ఉరికంబం ఎక్కించారు.

## మన కళ్లముందే బలైన సాయిబాబా

ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని చారిత్రక వాస్తవాలు. ఆదివాసులు దళితులు, మైనారిటీలు, అణచివేతకు గురవుతున్న జాతులకు అండగా నిలినందుకు జి. ఎన్ సాయిబాబా మన కళ్ల ముందే బలయ్యాడు. కేవలం 58 ఏళ్ల వయసులో 90% వికలాంగుడిగా ఉండి ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆయనకు మరణం సంభవించింది. అన్యాయంగా సుమారు పదేళ్ల పాటు అత్యంత ఘోరమైన అండా సెల్‌లో నిర్బంధించడమే అందుకు ప్రధాన కారణం. నిర్బంధ కాలంలో సరైన వైద్య సౌకర్యం అందక, సరైన వసతులు లేక, స్వచ్ఛమైన గాలి లభించక, మనుష్య సంబంధాలు దూరమై ఒంటరితనం కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురై తీవ్ర యాతన అనుభవించాడు. ఈ పదేళ్ల జైలు నిర్బంధ కాలమే ఆయన మృత్యువుకు దారి తీసింది.



## ఐరాస జోక్యం చేసుకున్నా ఫలించలేదు!

సాయిబాబా విడుదల కోసం అనేక ప్రజా సంఘాలు, పలు యూనివర్సిటీల మేధావులు, విద్యార్థులు, రచయితలు, కవులు, కళాకారులు చేసిన విజ్ఞప్తులు ఫలించలేదు. చివరకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది. తన మాతృమూర్తి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు మానవతా దృష్టితో నైనా అనుమతి లభించలేదు. చావును నిరాకరిస్తున్నారని బహిరంగంగా ప్రకటించి, చనిపోయే ఆరు మాసాల ముందు నిర్దోషిగా విడుదలైన పోరాటయోధుడు సాయిబాబా. ఆయన విడుదలై బయటకు వచ్చిన సమయంలో ఈ వాతావరణం ఆయనకు ఒక కొత్త అనుభూతిని ఇచ్చింది. తర్వాత ఏం చేస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు, ప్రజాసేవకే పునరంకితమవుతానని బలంగా ప్రకటించాడు. ఆదివాసుల కోసం, వారికి రక్షణ ఇచ్చే అడవి కోసం, శతాబ్దాలుగా వారి కాళ్ల కింద రక్షణలో ఉన్న ఖనిజాలను కార్పొరేట్ సంస్థల దోపిడీకి గురికాకుండా కాపాడేందుకు కృషి చేశారు. తనకు అంగవైకల్యం శరీరానికి మాత్రమే, మనసుకు కాదని ప్రకటించే ఆచరణతో చేశారు.

## మెదడు చురుగ్గా పనిచేయడమే నేరమని..

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నుంచి వచ్చి హైదరాబాద్, ఢిల్లీలో చదువు పూర్తి చేసి, ఉద్యోగం చేసినా జీవితకాలం ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల, ఆదివాసుల, వివిధ జాతుల విముక్తి పోరాటాల గురించే ఆలోచించాడు, చర్చించాడు, కార్యోన్ముఖుడై పనిచేశాడు. ఈ దేశ ప్రజల హక్కుల కోసం, కనీసం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కోసం ఆలోచించడమే పెద్ద నేరం అయింది. మెదడు చురుగ్గా పని చేయడమే బెయిల్ రాకుండా, ఘోరమైన శిక్ష విధించేందుకు కారణంగా కోర్టు వివరించింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ చేసిన అన్వేషణల విషయానికొస్తే ఆయనలో చైతన్యవంతంగా పని చేసింది కేవలం మెదడు మాత్రమే. ఇటు సాయిబాబా, అటు స్టీఫెన్ హాకింగ్ వీల్ ఛైర్‌కు మాత్రమే పరిమితమై భవిష్యత్ తరాల కోసం తమ జీవితాలను అంకితం చేశారు. సాయిబాబాకు వేసిన శిక్ష, స్టీఫెన్ హాకింగ్‌కు కూడా వేసి ఉంటే సైన్స్ పురోగతి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

## నాటి ప్రత్యక్ష కార్యాచరణ ఇప్పుడేది?

మానవాళి అభివృద్ధి కోసం, ప్రకృతి వనరుల రక్షణ కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, నిజాలు మాట్లాడినందుకు, దుర్మార్గాలను ప్రశ్నించినందుకు గొంతు నొక్కి వేయడం, జైళ్ల పాలు చేయడం, పలు రకాలుగా చంపడం నిత్యకృత్యమైంది. చనిపోయిన వెంటనే ఘనంగా అంతిమయాత్ర నిర్వహించడం, నిరసనగా బిగ్గరగా నినదించడం, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలలో చర్చలు జరపడం, సభలు సమావేశాలతో హోరెత్తించడం ఆనవాయితీగా మారింది. ఈ స్ఫూర్తి వారిని బతికించుకునేందుకు, కాపాడుకునేందుకు అవసరమైన ప్రతిఘటన రూపంలో కానరావడం లేదు. అమాయకులను ఎందుకిలా అక్రమంగా నిర్బంధిస్తున్నారని గానీ, వేధిస్తున్నారని గానీ ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణతో రాజ్యాన్ని అడ్డుకున్న ఘటనలు అరుదుగా ఉన్నాయి. భూమయ్య, కిష్టాగౌడ్‌లకు ఉరిశిక్ష విధించిన సమయంలో శ్రీ శ్రీ నాయకత్వంలో పౌర సమాజం జైలు వద్దే నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పలుమార్లు వాయిదా పడింది. చిలకలూరిపేట బస్సు దహనం కేసులో ఉరిశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చారు. కారంచేడు ఘటనపై స్థానికంగా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి న్యాయ విచారణ జరి పారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. సరైన సమయంలో ప్రత్యక్ష కార్యాచరణతో, సంఘటితంగా ఉద్యమించి పాలకుల దుర్నీతిపై పోరాడితే అనేక మందిని ప్రాణాలతో దక్కించుకో గలిగేవాళ్లమేమో..?

## పీడితుల పక్షం వహిస్తే పాశవిక శిక్షలు


ఫ్యాక్షనిస్టులు, రాజకీయ నాయకులు చేస్తున్న అకృ త్యాలు, హత్యలపై సరైన విచారణ ఉండదు, శిక్షలు ఉండవు. బడుగు బలహీన వర్గాలకు, పీడిత తాడిత ప్రజలకు అండగా నిలిచి పోరాడిన వారికే కొత్త కొత్త చట్టాలతో పాశవిక శిక్షలు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు కోసం, ప్రాథమిక హక్కుల కోసం ఉద్యమించడమే కాక, పాలకులను నిలదీసి ప్రశ్నించనంత కాలం సాయిబాబాలు వేధింపబడుతూనే ఉంటారు. వేటాడబడుతూనే ఉంటారు. బాధింపబడుతూనే ఉంటారు. బలవుతూనే ఉంటారు. పాలకుల ఫాసిస్ట్ వైఖరిని ప్రతిఘటించకపోతే, ఇలాంటి పాశవిక చర్యలు పునరావృతం అవుతాయి. పాలకు లు అమలు పరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలి, ప్రతిఘటించాలి. మానవతావాది సాయిబాబా రగిలించిన స్ఫూర్తితో ప్రజలను చైతన్యపరచాలి.

# పార్ట్ టైం అధ్యాపకులకు అభయహస్తం అందించండి!

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో, ఆ పార్టీ నాయకులకు ఎంత పాత్ర ఉందో, దానికి సమానమైన పాత్రను రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన వారి పాత్ర అంతే ఉంది. రాష్ట్రంలో ఆ పార్టీ అన్ని వర్గాలకు సంబంధించి డిక్లరేషన్‌లను విడుదల చేసింది. ఇందులో ముఖ్యంగా రైతు డిక్లరేషన్, నిరుద్యోగ డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్ లాంటివి ముందుగానే విడుదల చేసి ఎన్నికలకు వెళ్లి విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వారు ఇచ్చిన హామీల ప్రకారం, మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని ఎటువంటి షరతులు లేకుండా మహిళలందరికీ వర్తింపజేశారు. అలాగే గృహలక్ష్మీ పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు అందజేస్తున్నారు. పేద మహిళలకు 500 రూపాయలకు సబ్సిడీ ద్వారా వంటగ్యాస్‌ను అందించడం మూలంగా పేదవారి ఇండ్లలో వెలుగును నింపే పథకాన్ని కూడా ప్రారంభించారు. నిరుద్యోగ డిక్లరేషన్‌లో భాగంగా ఉద్యోగ క్యాలండర్లను ప్రకటించారు. ఇలా అన్ని రంగాలకు సంబంధించిన విషయాలను పరిష్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యావ్యవస్థలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ (%ఖుతీ-ుఱఎవ%) గురించి మాత్రం పట్టించుకోకపోవడం ఒక రకంగా ఆ వర్గంలో నిరాశను కలిగిస్తుంది.

## నియామకాలు పూరించకపోవడంతో..

గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విశ్వవిద్యాలయాలను కావాలనే విస్మరించినట్లు మనకు వారి విధానాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాల్లో ఏ ఒక్క వర్సిటీకి కూడా సరైన బడ్జెట్ అందించక ఉన్నత విద్య కుంటుపడే విధంగా చేసింది. వీటిలో ఖాళీలను పూరించేందుకు జాప్యం చేస్తూ అచేతన స్థితిలో పడేసి 10 సంవత్సరాల కాలాన్ని గడిపేసింది. అలాగే ప్రైవేటు విశ్వవిద్యాలయాన్ని ప్రోత్సహించి కార్పొరేట్ విద్యావంతులకు వారి విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసుకునే వెసులుబాటును కల్పించింది. 2013 తర్వాత నియామకాలు లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పర్మినెంట్ ఫ్యాకల్టీలు లేక ఒప్పం ద, పార్ట్ టైం అధ్యాపకులపై ఆధారపడి విద్యాలయాలను నడిపించే పరిస్థితి ఉంది. నిరుపేద వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువుకునే విశ్వ విద్యాలయాలలో సరైన వసతులు, బోధన సిబ్బంది లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ



కుంటుపడటంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ర్యాంకులలో కూడా తెలంగాణ విశ్వవిద్యాయాలు చాలా వెనుకబడి ఉన్నాయి.

## ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా..

తెలంగాణ రాష్ట్రంలో పది ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో దాదాపు 1700 మంది తాత్కాలిక అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నారు. ఇందులో చాలామందికి గతంలో చిన్న ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినా ఉన్నత విద్యను అభ్యసించాలని అభిలాషతో తమ ఉద్యోగాలను వదిలి పీహెచ్‌డీ, పీడీఎఫ్ లాంటి ఉన్నత డిగ్రీలను పూర్తి చేశారు. ఈ ఉన్నత చదువులే ఈ రోజున వారికి శాపంగా మారాయి. ఎందుకంటే, గత ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీలను పూర్తి చేయక, కాలయాపన చేయడం ద్వారా వారికి సకాలంలో విశ్వవిద్యాలయంలో పనిచేసే అవకాశం లభించక, అక్కడే పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నారు. వీరికి సర్వీస్‌కి సంబంధించిన నిబంధనలు లేవు. కనీసం వారికి అసోసియేట్ ప్రొఫెసర్ అయ్యే అవకాశం కూడా కల్పించలేదు. ఎటువంటి ఉద్యోగ భద్రత గాని, ఆర్థిక భద్రత గాని లేదు. వేతన చెల్లింపులలో కూడా ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఒక్కొక్క నియమాన్ని పాటిస్తూ ఉంది. వేతనంలోనూ చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. వారికి అందించే వేతనం చాలా తక్కువ.


## సెలవురోజుల్లో పస్తులే..!

అన్ని యూనివర్సిటీలలో సెమిస్టర్ విధానం ఉండడం మూలంగా దాదాపుగా ప్రతి సెమిస్టర్‌కి 90 రోజుల పనిదినాలను నిర్ణయిస్తారు. ఈ 90 రోజుల పని దినాల్లో ప్రభుత్వ సెలవులు వచ్చిన పరీక్షలు జరిగినా, పండగలు వచ్చినా, బందులు చేపట్టినా మొదటగా విశ్వవిద్యాలయంలో నష్టపోయే వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే వారు పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే. సెలవు రోజున మిగతా ఉద్యోగస్తులు అందరూ సంతోషంగా గడిపితే ఈ పార్ట్ టైం అధ్యాపకులు మాత్రం ఆ రోజున వేతనం లేదని బాధపడటం గమనించవచ్చు. పైగా ప్రతి సెమిస్టర్‌కి దాదాపుగా నెల రోజుల సెలవులు వస్తాయి. ఈ రోజులలో వారికి వేతనం లభించదు. దీంతో ఈ కాలంలో వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా సంవత్సరం పొడవునా కేవలం ఆరు నెలల జీతంతో అర్ధాకలితో తమ జీవితాన్ని గడుపుతున్నారు. కానీ పనిలో మాత్రం పర్మినెంట్ అధ్యాపకులతో సమానంగా పనిగంటలు కేటాయించడం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం వారికి లభించే కొంత వేతనాన్ని కూడా తగ్గించే ప్రయ త్నంలో ఉన్నతాధికారులు ఉంటారు.

## నేటికీ అమలు కాలేదు..

ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అభయహస్తం వారి జీవితంలో వెలుగునిస్తుందని వారు భావించారు. ప్రభుత్వం ఏర్పడగానే తమ సమస్యలను పరిష్కరిస్తుందని భావించారు. దురదృష్టవశాత్తూ ఇప్పటికీ వారికి ఎటువంటి ప్రతిఫలం లభించలేదు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తంలో భాగంగా విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపకులకు 50 వేల రూపాయల కనీస జీతం 12 నెలల పాటు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. కానీ ఇప్పటికీ ఇది అమలు కాలేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని ఇప్పటికైనా పరిగణనలోకి తీసుకొని విశ్వవిద్యాలయాల్లో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తారని భావిస్తున్నాం. సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని విన్నవించుకుంటున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి అందరి సమ స్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపినట్లుగానే వర్సిటీల్లోని పార్ట్ టైమ్ అధ్యాపకులపై కూడా తమ దృష్టిని కేంద్రీకరించాలని ఆశిద్దాం.

# 'అసలు' మిగిలే ఉంది




అనుకున్నట్టే వాంగ్చుక్ తన దీక్ష విరమించారు. అనుకున్నట్టే కేంద్రం ఒక మెట్టు దిగింది. హోంశాఖ సహాయ మంత్రిని చర్చలకు పంపుతానంది. మోడీ, షాలతోనే చర్చిస్తానన్న వాంగ్చుక్ బృందం తమ పట్టు సడలించింది. పదహారు రోజుల దీక్ష అంకం ముగిసింది. ఈ దీక్ష విరమిస్తూ వాంగ్ చుక్ 'తాను మరోసారి దీక్ష బూనాల్సిన స్థితి రాదనే ఆశిస్తున్నా'నన్నాడు. అదే జరగాలని ఆశిద్దాం. అక్కడ, అంటే లడఖ్లో ఉద్యమిస్తున్నది ఒక వ్యక్తి కాదు. కాబట్టి, ఒక వ్యక్తితోనో, పార్టీతోనో చర్చలు కాదు. మో-షా బృందానికి ఆర్టికల్ 370 రద్దు చేసినంత తేలికగా ఈ సమస్య పరిష్కారమయ్యేలా లేదు. ఇప్పటికే లడఖ్ బౌద్ధ సంఘాల కో-కన్వీనర్ డోర్జే లాక్రుక్ 'తమ నాలుగు పాయింట్ల ఎజెండా నుండి వెనక్కి తగ్గేదేలే' అని ప్రకటించారు. కొందర్ని కొన్నిసార్లు మోసం చేయొచ్చుగానీ అందర్నీ అన్నిసార్లూ మోసం చేయలేరన్న నానుడి భారతీయ జనతా పార్టీకి ఎంత తొందరగా అర్థమైతే లడఖ్కు అంత మంచిది. లడఖ్ రెండు స్వయం ప్రతిపత్తిగల ప్రాంతాల సమూహం. అవి అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్సు. జమ్ముకాశ్మీర్ ప్రజల సంస్కృతి వేరు, లడఖ్ ప్రజల సంస్కృతి వేరు. మతం వేరు. మనోభావాలు వేరు. 2019లో ఆర్టికల్ 370 రద్దు సందర్భంలో లడఖ్లో విస్తృత చర్చ జరగలేదు. ప్రజల ఆమోదం లేదు. కొందరు వ్యక్తుల ఆమోదం తీసుకుని లడఖ్ను ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటుచేశారు. 'లోక్నీతి' సర్వే ప్రకారం కాశ్మీర్ లోయలో దాదాపు ప్రజలంతా 370 అధికరణ రద్దును వ్యతిరేకిస్తున్నారు. హిందువులు మెజారిటీగా ఉన్న జమ్మూలో 40శాతం మంది ప్రజలు ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తున్నారు.

అత్యధిక మంది 370 ఆర్టికల్ను పునరుద్ధరించాలని కోరుతున్నారని లోక్నీతి సర్వే పేర్కొంది. లడఖ్లో కొందరైనా వ్యతిరేకించక పోవడానికి కారణం నాటి జమ్మూకాశ్మీర్ శాసనసభలో మెజారిటీ జమ్మూ-కాశ్మీర్ వారే ఉండటంవల్ల తమ ఆకాంక్షలు నెరవేరడం లేదని భావించారు. కానీ, కేంద్ర పాలిత ప్రాంతమైన తర్వాత కేంద్రమే పాలిస్తుందని పసిగట్టలేకపోయారు. మొన్నటితో వాంగ్చుక్ నిరవధిక దీక్ష ముగిసినా ఆయన లేవనెత్తిన పర్యావరణ సమస్యలు అలానే ఉన్నాయి. 'పర్యావరణం' పెట్టుబడిదారీ విధానానికి విలోమాను పాతంలో ఉంటుంది. అందుకే అనేక పశ్చిమదేశాల్లో పర్యావరణ వేత్తలు, గ్రీన్స్ మూవ్మెంట్ సోషలిస్టు, కమ్యూనిస్టులతో కలిసి ఉద్యమిస్తున్నారు. ఇది వాంగ్చుక్ వంటి వారి దృష్టిలో ఉందా అనేది పరిశీలించుకోవాలి. అక్కడి పర్యావరణాన్ని దెబ్బతీసేలా ఖనిజ నిక్షేపాలను తవ్వనిస్తారా, లేదా చూడాలి. ఇజ్రాయిల్ బంధం గట్టిగా బిగిసిపోయినాక ఆయుధాలు, మందుగుండు తయారీలో లడఖ్లో విస్తారంగా దొరికే గంధకం (సల్ఫర్)ను అదానీ హస్తగతం కాకుండా మోడీ సర్కార్ నియంత్రిస్తుందా? లడఖీయుల ప్రధాన డిమాండ్ వారికి రాష్ట్ర హొదా లేదా ఆరవ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్లు కీలకమైనవి. మిగతా దేశమంతాలాగానే ఉపాధి సమస్య వారికీ ప్రధానం. 370 అధికరణం రద్దుచేసి తమ జీవిత లక్ష్యం నెరవేరినట్లు ఆర్ఎస్ఎస్, బీజేపీలు 2019 నుండీ చంకలు గుద్దుకుంటున్నాయి. కాని నేడు ప్రజల నిత్య జీవిత సమస్యలను ముందుకు తెచ్చింది వాంగ్ చుక్ బృందం. ఏడాదంతా మంచు దుప్పటి పరుచుకునుండే ప్రాంతంలో పశువులకు అవసరమైన పచ్చిక మైదానాలు, మనుషులకు (పశు వుల్తో సహా) మంచినీరు అందించడం కీలకమైంది. 370 రద్దుతో 'స్కీయింగ్' (మంచులో ఆడే ఆటల) కోసం భారత పెట్టుబడిదార్లు ఇప్పటికే వెంపర్లాడుతున్నారు. వెరసి, ఇవన్నీ ఆ ప్రాంత పర్యావరణాన్ని ధ్వంసం చేస్తాయని ఆ ఉద్యమం ఆరోపిస్తోంది. అందుకే, 370 అధికరణం రద్దు కోసం 2019లో మోడీ బృందం నయానా, భయానా చాలామందిని లొంగదీసుకుంది. కాని నేడు ఈ ఉద్యమం లేవనెత్తిన కీలక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? 370 ఆర్టికల్ రద్దును ఉపసంహరించాలనే పార్టీల కూటమి నేడు జమ్మూ-కాశ్మీర్లో అధికారంలో ఉంది. ఇప్పటికే వారి క్యాబినెట్ ఆ డిమాండ్ను పునరుద్ఘాటించింది. ఆ సమస్య ఎలా ఉన్నా లడఖ్కు రాష్ట్ర హొదా కల్పించాలనే న్యాయ సమ్మత డిమాండ్ను ఆమోదించడం మోడీ సర్కార్కు తప్పనిసరి.